పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనను
శ్రీవిజయ రైస్ శంపెనీ

ఆంధ్రపత్రిక

FOUNDER : LEGEND HARAKA K. NAGESWARA RAO

రజీకర్పూర్
బత్తీలు
N. K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING "BANGALORE-2"

గురువారం 18-4-1963 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 పైసలు

కాశ్మీర్ లోయను పాకిస్తాన్‌కు పంచి ఇవ్వడం అసంభవం

అమెరికా పథకంపై నెహ్రూ వ్యాఖ్య

సమస్య పరిష్కారం కాకపోగా కొత్తచిక్కులు ఉత్పన్నమౌతాయని ప్రధాని హెచ్చరిక

న్యూయార్క్, ఏప్రిల్ 17 :

కాశ్మీర్ లోయను భారత పాకిస్తాన్ దేశాలు పంచుకోవాలంటూ అమెరికా మద్దతుతో తయారైన ఒక పథకాన్ని భారత ప్రధాని శ్రీ నెహ్రూ వ్యతిరేకిస్తున్నట్లు న్యూయార్క్ టైమ్సు పత్రిక నేడు ఉటంకించింది.

శ్రీ నెహ్రూ ఆ పత్రిక విలేఖరికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, కాశ్మీర్‌లోయ అర్థికంగానూ, మానసికంగానూ ఏకీభవించమనీ, దానిని విభజించటం భారతదేశానికి ఏమాత్రం ఇష్టంలేదనీ స్పష్టంచేశారట.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి, శ్రీనగర్‌ను భారతదేశానికి విడిచిపెట్టి, దాని వాయువ్యంగా లోయను విభజించటం "ఆచరణ యోగ్యమైన పరిష్కారమార్గమని" అమెరికా భావిస్తున్నట్లు అనధికారికంగా తెలుస్తోందని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది.

ఈ పథకాన్నిగూర్చి విలేఖరి అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ "అట్టి పథకంవల్ల సమస్య పరిష్కారంకావటం ఎలా ఉన్నా పెక్కు ఇతర సమస్యలు ఉత్పన్నమౌతాయి"నీ, "ఏ పరిష్కారమైనా, నిజమైన పరిష్కారం అయి ఉండాలి"నీ అన్నట్లు ఈ పత్రిక ఉటంకించింది.

కాశ్మీర్‌సమస్య పరిష్కారంకాగలదని తమకు అంతగా ఆశాభావంలేదనీ. అయితే "పరిష్కారం కుదరాలని మేము అనుకున్నాము కనుక" కాబట్టి సరాసరి తెలియజేయటానికి తాము సిద్ధంగాలేమని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఏ పరిష్కారం కుదుర్చుకున్నా, అది ఉభయ దేశాలలోనూ ప్రజాభిప్రాయం పొందేదంటూ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ వ్యక్తంచేసిన అభిప్రాయంలో శ్రీ నెహ్రూ ఏకీభవించారు. "అది నిజమేకావచ్చు. ఏదేశానికీ తాను కోరుకున్నదంతా లభించదు. అయితే ఉభయ పక్షాలలోనూ నైరాశ్యం ప్రబలటం కంటే, అప్రతిష్ఠ అయినా మేలే. ఎందుకనంటే నైరాశ్యం కలుగితే చిక్కులు పెరుగుతూనే ఉంటాయి" అని అన్నారు.

విశాఖతీరంలోకనబడింది చైనాఓడ కాదు

అధికార ప్రతినిధి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 17: విశాఖపట్నం జిల్లాలో గోదావరి ముఖమునకు 20 మైళ్ళ దూరములో ఆదివారమునాడు కనబడిన గుర్తు తెలియని ఓడ జపాన్ వ్యాపారనౌకయని, దాని పేరు 'హోయూరి యావ'అని ఇప్పుడు అధికార పూర్వకముగా గుర్తించబడింది.

నిన్నరాత్రి ఆ ఓడతో వార్తా సంబంధము ఏర్పడినదనీ, అది చైనా ఓడగానాని తెలిసిందనీ అధికార ప్రతినిధి తెలియజేశారు. గుర్తించడములో లోపమునకు స్థానికఉద్యోగులు దానని చైనా ఓడ అనుకున్నారని కూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

పత్రికలు విశాఖపట్నంలోని నౌకాదళాధికారులనుంచి సమాచారం సేకరించారు.

నౌకపై చైనావారికాం లేదని నావికులు మటుకు చైనీయులేనని తెల్పబడింది.

ఆనౌక వాణిజ్యనౌకగా కన్పిస్తున్నదని, నౌకదళం నౌక కాకపోవచ్చునని కూడా నౌకాదళాధికారులు తెలియ చేశారు.

నౌక ఎచ్చటికి వెళుతున్నదో యింకా స్పష్టంకాలేదు. భారత వాణిజ్యనౌకలు చైనా నౌకను చూచి దూరంతోటే చైర్‌నన్ ద్వారా విశాఖపట్నంలోని నౌకాదళాధికారులకు వర్తమానం పంపారు.

లావోస్ పరిస్థితి

బ్రిటన్ రష్యాలకు చైనా విజ్ఞప్తి

పెకింగ్, ఏప్రిల్ 17 : లావోస్ పరిస్థితిపై సత్వర సంప్రతింపులను జరుపవలసిందిగా నిన్న చైనాప్రభుత్వం బ్రిటన్, రష్యాలకు విజ్ఞప్తి చేసింది.

లావోస్ పరిస్థితి ఇంకా క్షీణిస్తే, లావోస్ సమస్యలపై జరిగిన 14 రాజ్యాల జెనీవా ఒప్పందానికి సహధ్యక్షులైన ఈ రెండు దేశాల ప్రతినిధులు తిరిగి సమావేశాన్ని ఏర్పాటుచేసి పరిస్థితిని పరిశీలించాలని చైనా సూచించింది.

లావోస్ పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదని ఇది కేవలం అమెరికా సామ్రాజ్య

(4 వ పేజీ చూడుడు)

పౌరరక్షణ వ్యవస్థను శాశ్వతశాఖగా మార్చే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రభుత్వం పౌరరక్షణ వ్యవస్థను ఒక శాశ్వతశాఖగా వుంచవచ్చునని అనుకొంటున్నారు.

దేశీయవ్యవహారాల మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తమ శాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో ఈ విషయం సూచించినట్లు తెలిసింది.

బ్రిటన్ పౌరరక్షణ ప్రణాళిక జనరల్ ఇస్మిన్ ఇటీవల మనదేశం వచ్చినప్పుడు ఇట్లా చేయవలసిందని సూచించారట. బ్రిటన్‌లో శాశ్వత పౌరరక్షణశాఖ వున్నదనీ, అది సాలీనా 26 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నదనీ ఆయన తెలిపారట.

మనదేశం అంత మొత్తాన్ని ఖర్చుపెట్టజాలకపోయినా, పౌరరక్షణ పథకాలు జరుగుతే ఖర్చుపెట్టటం ఆవశ్యకమని శ్రీ శాస్త్రి అన్నారట.

జనాభా పెరుగుదల అరికట్టకపోతే భారత్ అభివృద్ధికి దెబ్బ

20, 30 సంవత్సరాలలో జనన సంఖ్య తగ్గనిపక్షంలో జనాభా రెట్టింపయ్యే ప్రమాదం

వాషింగ్టన్, ఏప్రిల్ 17 :

జననాల సంఖ్య కనుక తగ్గకపోతే, భారతదేశం జనాభా ఈ శతాబ్దం అంతానికి, అనగా ఇంకో 37 ఏళ్ళలో ఇప్పటికన్నా రెట్టింపు అయ్యే సావకాశం వున్నట్లు అమెరికా శాస్త్రవిజ్ఞానపరిషత్తువారు అంచనా వేస్తున్నారు.

ఈ జనాభా పెరుగుదలవల్ల ఆదేశం తలసరి ఆదాయాలు పెరగడం కష్టం అవుతున్నట్లు ఈ పరిషత్తు తాలూకు శాస్త్రజ్ఞులు తెల్పారు.

"ప్రపంచం జనాభాగూడా క్రీ. శ. 200 నాటికి రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం ఇది 300 కోట్లుగావుంది. ఇందులో అంతటి పెరుగుదల రాకుండా వుండాలంటే, కుటుంబ నియంత్రణపద్ధతులను ప్రపంచం అనుసరించక తప్పదు" అని వారు సూచించారు.

శాంతికోసం అయిన కృషి తర్వాత ఈ జనాభానియంత్రణమే అతిముఖ్యమైన సమస్య అంటూ, అందుకు వారు మరికొన్ని సలహాలు ఇచ్చారు. కుటుంబనియంత్రణాన్ని, ప్రజల శక్తిని అదుపులోపెట్టడానికి అవసరమైన విజ్ఞానాన్ని ప్రజలలో ప్రచారం చెయ్యాలని, అందు నిమిత్తం తగినంతమందికి శిక్షణఇవ్వాలని వారు సూచించారు.

భారతదేశం విషయమై ప్రత్యేకంగా పేర్కొని, అక్కడా జననసంఖ్య తగ్గకపోతే 20, 30సంవత్సరాలలో జనాభా 90 కోట్లకు పెరుగుతుందని, అదేజరిగితే ఆహారోత్పత్తి ఖర్చులు పెట్టలేక పోతుందని వారు హెచ్చరిస్తూ, ఇదివరకే పేర్కొంటున్నది. ఇప్పుడున్న జననసంఖ్య మారకుండా ఇట్లాగే వుండేపక్షంలో పారిశ్రామిక ఉత్పత్తిగూడా రెట్టింపు అయ్యేవీలుంది.

వారు ఇంకా ఈనివేదికలో ఇట్లా వ్రాశారు: "ఇంకోతరంవరకు భారతదేశంలో అర్థికోత్పత్తి జనాభా పెరుగుదలకు రేటుకన్నా అధికంగా వుంటుంది. అయితే ఈ కనీసపు లాభంవల్ల, అర్థికాభివృద్ధికోసం భారతదేశం సాగిస్తున్న పోరాటం చరితార్థం అవుతుందనడానికి వీలు లేదు. అందువల్ల భారతదేశంవంటి దేశాలు, జనాభా పెరుగుదలను అరికట్టుకోగల పక్షంలో మంచిలాభప్రదమని పరిచయం పెద్దపరాయం దాగి అన్నప్రశ్న ఉదయిస్తున్నది. అందుకు "తప్పకుండా సాధ్యపడుతుంది" అన్నదే సమాధానం.

నానాటికీ వృద్ధిపొందే
సెక్యూరిటీలలో
మదుపు పెట్టండి
అచేతనమైన
లోహంకోసం ధనాన్ని
వ్యయం చేయకండి

ఈజిప్టు సిరియా ఇరాక్‌ల కొత్త ఫెడరేషన్

ఖరారు నామా పై చేవ్రాళ్లు

కైరో, ఏప్రిల్ 17 : ఈజిప్టు, సిరియా, ఇరాక్ ఒక కొత్త ఫెడరేషన్‌గా ఏర్పడినట్లు వెల్లడించే పత్రంపైన నేటిఉదయం కుబ్బే ప్రాసాదంలో సంతకాలు జరిగాయి.

ఈ ఫెడరల్ సభకంప్రకారం ఒక ఫెడరల్ అసెంబ్లీ ఏర్పడుతుంది. అదిఅధ్యక్షుణ్ణి మరియు ప్రాంతీయ ఉపాధ్యక్షులను ఎన్నుకొంటుంది. ఫెడరేషన్‌అంతటికీ ఏకరాజకీయ, సైనికనాయకత్వం, విదేశాంగ విధానం వుంటాయి.

32 పుటలున్న ఈ పత్రంపై ఈజిప్టు అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్, సిరియా జాతీయ విప్లవమండలి అధ్యక్షుడు మేజర్ జనరల్ లాఫీ అతాసీ, ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ అహ్మద్ హుసేన్ బాకర్, ఐక్యతా సమాలోచనలలో పాల్గొన్న యూడుదేశాల ప్రతినిధులూ సంతకాలు చేశారు.

యెమెన్ అధ్యక్షుడు అబ్దుల్లా సల్లాల్ తమదేశంకూడా అరబ్బు ఫెడరేషన్‌లో సభ్యమైనంత త్వరలో చేరుతుందనీ తర్వాత ఆల్జీరియాకూడా చేరుతుందనీ అన్నట్లు సన్నారేడియో ప్రకటించింది.

నాసర్ పవిత్రాశయం

పత్రంపై దస్కత్‌చేయటానికి కలంచేత పుచ్చుకొని గమాల్ అబ్దుల్ నాసర్ ఈ విధంగా అన్నట్లు కైరో రేడియో ప్రకటించింది. "దయామయుడైన భగవంతుని సంస్మరించి, అరబ్బుజాతి తరఫున ఈ సమైక్యతకై భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈసమైక్యత శాంతమనీ, శాశ్వతమనీ, సుదృఢమనీ అయి, అరబ్బుజాతికి గర్వకారణం వుండేట్లు భగవంతుడు అనుగ్రహించుగాక. అరబ్బుదేశాలన్నిటికీ ఈ సమైక్యత మాతృస్థానం వహించవలెనని భగవంతుడు సంకల్పించుగాక."

ఈ పవిత్రాశయం స్థాపించినమీదట శ్రీ నాసర్ ఆ పత్రంపై చేవ్రాలు చేశారట. తర్వాత శ్రీ అతాసీ, శ్రీ బాకర్ సంతకాలు చేశారు. ఏమైనప్పటికీ శ్రీ నాసర్, సమైక్యతా సమాలోచనలలో పాల్గొన్న ప్రతినిధులందరినీ కూడా దానిమీద దస్కతుచేయవలసిందిగా కోరారు. వారందరితో కరచాలనంచేశారు.

నూతన సమైక్య అరబ్బు రిపబ్లిక్‌ను ఏర్పరచినన్న నిర్ణయం జరిగినట్లు గత బుధవారం కైరోలో ప్రకటించబడింది. అటు తర్వాత ఈ రిపబ్లిక్కు ఎట్లా ఏర్పడలి. ఎట్లా పనిచెయ్యాలి అన్నవివరాలు స్పష్టంగా కాగితంమీద పెట్టేందుకు 5 గురితో ఒక ఉపసంఘం ఏర్పాటు అయింది. ఆ సంఘం నిన్న 6 గంటలసేపు జరిగిన సమావేశంలో ఆ పనిని పూర్తిచేసింది. ఆ 'సమైక్యతా ప్రకటన' ముసాయిదాను యూడుదేశాల ప్రతినిధివర్గాలు పరిశీలించి దానికి సవరణలు ఇవ్వాలి.

ఇరాక్, సిరియాలలో తిరుగుబాట్లు జరిగి, కొత్తప్రభుత్వాలు నెలకొన్నతర్వాత నెలలోజరిగిన ఈ సమైక్యతా సమాలోచనలు ప్రారంభమైనసంగతి తెలిసిందే.

కాశ్మీర్‌పై కరాచీలో 22 నుండి మంతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: కాశ్మీర్‌పై తిరిగి భారత్–పాకిస్తాన్ సమాలోచనలు ఏప్రిల్ 22 నుంచి కరాచీలో ప్రారంభం అవుతాయి. భారత ప్రతినిధివర్గం సర్దార్ స్వరణ్‌సింగ్ నాయకత్వాన ఇక్కడనుంచి 21 న బయలు దేరుతుంది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: ఈ వారాంతంలోగా భారత ప్రభుత్వంవారు దిగువమతి విధానాన్ని ప్రకటించగలరని తెలియవస్తున్నది.



సుధీ ప్రకాశ్

బుద్ధిబలమును అభివృద్ధిచేసి దేహబలమును సంగరును.
రిజిస్టర్డ్: శ్రీ లక్ష్మీ నృసింహ ఆయుర్వేద వైద్యశాల, పద్మనగిరి పేట-మచిలీపట్నం
ప్రొప్రయిటరు:
ఆయుర్వేద భిషగ్మణి బృందావనం వెంకటనారాయణాచార్యులు

కావలెను

యస్. కె. జి ఓరియంటల్ హైస్కూలు, (ప్రొద్దుటూరు, కడప జిల్లా)
1. లెక్చరర్ బి. ఏ. బి. ఇడి.,
2. సంస్కృతపండితుడు (సాహిత్యతిలోమణి) గ్రేడు I లేక II

అప్లికేషన్ కరస్పాండెంటుగారికి పంపుతూ, ఒక కాపీ ఛీఫ్ స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్సు, ఆంధ్రప్రదేశ్, విజయవాడ-3కు పంపవలెను. వం. నామా యెరికలయ్య, కరస్పాండెంటు.
12-4-63

సెలెక్ట్ (మద్రాసు) లో నేడే చూడండి
రోజూ 3 ఆటలు
"వాగ్దానం" (తెలుగు)
నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, గిరిజ, సూర్యకాంతం, పద్మనాభం, చలం, నాగయ్య మొదలగువారు నటించిన గొప్ప సాంఘిక చిత్రం.
శ్రీ లక్ష్మి ఫిలింస్ రిలీజ్, P. P. 24675, మద్రాసు-1.

దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నెం. కెబి/37/63/తేది 12-4-63

వాల్తేరులోని కొత్త మూర్వలింగయార్డునందు ఈ దిగువతెల్పిన సెక్షన్లలో మట్టి పని కురియు ఇతర నానావిధపనులు (వంతెనలు చేర్చక) చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్లవద్దనుండి నిర్ణయించిన ఫారములలో సీలుచేయబడిన టెండర్లు జనరల్ మేనేజరు, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్. ఎస్. వారిచేత కోరబడుచున్నవి.

			కాంట్రాక్టు సుమారు విలువ	డిపాజిట్టు చేయవలసిన సవిన్నెస్టు సొమ్ము
			రు.	రు.
సెక్షన్ III-ఎ	చైనేజి 11000 మొదలు 16100 మధ్య కాలువల మార్గము మరలించుట మరియు రిసెప్షన్ యార్డు		12 లక్షలు	20,000
సెక్షన్ III-బి	చైనేజి 5600 మొదలు 11000 మధ్య కాలువలను మరలించుట మరియు యార్డుల క్లేసిఫికేషను		20 లక్షలు	20,000
సెక్షన్ IV-ఎ	చైనేజి 0 మొదలు 5600 కు మధ్య డెస్పాచ్ యార్డు మరియు కాలువల మరలించుటకు		21.5 లక్షలు	20,000
సెక్షన్ IV-బి	చైనేజి 0 మొదలు 5600 కు మధ్య కాలువలను మరలించుట మరియు సిడింగ్ యార్డు		29.5 లక్షలు	20,000

టెండర్లు తేది 13-5-1963 మ. 3 గంటలవరకు అందుకొనబడి వాటిని అదేదినము సా. 3-30 గంటలకు చీఫ్ ఇంజనీరు, ఆఫీసు, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్. ఎస్. వద్ద తెరువబడును.

టెండర్లు ఒక సెక్షనునకుగాని, లేక అంతకంటే ఎక్కువ సెక్షనులకుగాని వారి ఇష్టమ్ము వచ్చినట్లు టెండర్లు పంపవచ్చును. ఈ ప్రాజెక్టు పనులకుగాను పర్మెనెంటు ఎర్నెస్టు సొమ్ము క్రింద రు. 25000/- గలిగియున్నవారు, ఎన్ని సెక్షనుల పనికైనా లేక అన్ని సెక్షనుల పనికికూడా, పై డిపాజిట్టు హోమీగా టెండరు పంపవచ్చును.

కంట్రాక్టు షరతులు వగైరాలతోకూడిన టెండరుఫారములో చీఫ్ ఇంజనీరు, డి.బి.కే. రైల్వే (ప్రాజెక్టు), వాల్తేరు ఆర్.ఎస్. వారి ఆఫీసునుండి 10-5-63వరకు పెట్టు ఒకటికి రు. 20/- (ఇరువది రూపాయలు మాత్రము) (తిరుగు జమరాదు) చీఫ్ క్యాషియర్, డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్.ఎస్. వారివద్ద స్వయముగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి పొందిన రశీదును దాఖలుపర్చి, చీఫ్ ఇంజనీరువారి ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును.

జనరల్ మేనేజరు.
డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు.

టెండరు నోటీసు నెం. 31

ప్రాజెక్టు ఇంజనీరు, సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు, హైదరాబాద్ (ఆ.ప్ర.) వారు ఈ క్రింద వివరించిన పనులు చేయుటకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంటు, రైల్వేలు, ఎం.ఇ.ఎస్. వగైరాలయందు రిజిస్టరైన 1 వ తరగతి కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము	సేల్స్‌టాక్సుతో రాళ్ళు/ఎం.ఒ.గా చెల్లించవలసిన టెండర్ సెట్టు వెల	పనిపూర్తి కావలసిన కాలము
		రు.	రు.	రు.నయా పై.	
1.	సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు, కూకట్‌పల్లి, హైదరాబాద్ ఫ్యాక్టరీ ప్రాంతమందు వుదాదుల పై భాగమందు ఆర్.సి.సి పాత చట్టములో అడ్మిన్‌స్ట్రేటివ్ బ్లాకు నిర్మాణము ...	6,71,300/-	16,800/-	34.68	14 నెలలు
2.	సింథెటిక్ (డ్రగ్స్) ప్రాజెక్టు, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్దనున్న పట్టణప్రాంతమందు IV వ క్వార్టరు నివాస గృహముల నిర్మాణము ... (రీకాల్ నోటీసు నెం. 23)	83,000/-	2,075/-	10.20	8 నెలలు

1. టెండర్లు 18-5-1963 తేదీ సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును.
2. టెండర్లను ఈక్రింది సంతకందారునిచే 18-5-1963తేదీ సా॥ 4 గంటలకు తెరువబడును.
3. అయిటమ్‌ల షెడ్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలలోనున్న టెండరు ఫారములు 2-5-1963 వ తేదీ నుండి 14-5-1963 వ తేదీవరకు ఉ॥ 10 గంటల మొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసువనివేళల దినములలో విక్రయింపబడును. టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన విలువ తిరుగజమరాదు.
4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చినవారుమాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.
5. ఎం.డి.ఎస్.ఎస్. ప్రకారము పనులు జరుపబడును.
6. పని యిచ్చిన (7) దినములలోగా ప్రాజెక్టు అధికార్లు పూర్తిచేసిన అగ్రిమెంటు బాండుమీద సంతకముచేసి, విజయముపొందిన కంట్రాక్టరు అగ్రిమెంటు చేసికొనవలెను.
7. ఎర్నెస్టుసొమ్ము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" ఖాతాలు చెల్లించవలెను. పై సేరున బ్యాంక్ డ్రాఫ్ట్‌లు కూడ అంగీకరింపబడును. కాని చెక్కులు తీసికొనబడవు.
8. కంట్రాక్టరులు తమ రిజిస్ట్రేషను వివరాలును మూపగోరిన చో చూపవలెను.
9. ఇతర ప్రాంతములనుండి టెండరు డాక్యుమెంట్లు తెప్పించుకొనగోరు కంట్రాక్టరులు, తగిన వ్యవధి ఉండేట్లుగా దరఖాస్తు చేయవలెను. పోస్టలు ఆలస్యములకు యీ ఆర్గనైజేషన్ యేమాత్రము జవాబుదారి వహించదు.

"గాంధిభవన్," హైదరాబాద్ ఏ.పి., 10-4-1963.

ఫారీ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లి॥ (టి. వీరనాథ్ రావ్)
ప్రాజెక్టు ఇంజనీర్.

రు 1 లక్ష బంగారం ఎక్సైజు సిబ్బంది స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16 కేంద్ర ఎక్సైజుశాఖ సిబ్బంది జరిపిన ఒకదాడిలో సుమారు రు 1 లక్ష విలువైన బంగారం స్వాధీనమయ్యింది. ఎక్సైజు సిబ్బంది జరుపుతున్న అనేకదాడుల్లో ఇప్పటికి చివరిది నిన్న జరిగింది.

ఒక్క సికింద్రాబాదులోనే 6 బంగారు దుకాణాలను, స్వర్ణ వ్యాపారుల ఇళ్లను సోదా చేశారు. హైదరాబాదులో పెక్కుమంది ధనిక వ్యాపారుల ఇళ్ళను సోదా చేశారు. ఇటీవల కామారెడ్డిలో కొన్ని దుకాణాలు, ఇళ్లపై ఎక్సైజు సిబ్బంది దాడి జరిపారు.

కేంద్ర ఎక్సైజుశాఖ హైదరాబాదు డివిజన్ అసిస్టెంటు కలెక్టరు, శ్రీ కె. ఎస్. అంబస్తా ఉదేశంతో ఇవి జరిగాయి.

తీరాంధ్రం

రాజమండ్రిలో భారత ఫుట్‌బాల్ పోటీలు

రాజమండ్రి, ఏప్రిల్ 16: ధార్వర్ నుండి స్వామినాయుడు మెమోరియల్ అఖిలభారత ఫుట్‌బాల్ టోర్నమెంటు నిన్న మధ్యాహ్నం యిక్కడ ప్రారంభమైంది. విజయవాడ గోల్డెన్ జూబిలీ (విజయవాడ), పెదకాపు మెమోరియల్ (కాకినాడ) జట్లమధ్య మొదటి పోటీ జరుగగా విజయవాడ టీము 1-0 గోలు తేడాతో ఆధిక్యత వహించి వున్నప్పుడు వర్షగళ్ళవాన పడి ఆట నిలిపివేశారు.

డాక్టర్ ఎస్ ఆర్. రావు (గంగూలీ), డాక్టర్ ఎస్. బి. రావు (విట్టి), కె ఎస్ ఎస్. కె. రావు (బుచ్చి), శ్రీ ఎస్ బి. రావు (అచ్చి), శ్రీ ఎస్. హెచ్. రావు (కన్నా) డాక్టర్ ఎస్ వి. రమణరావు (టోర్నమెంటు పటి మేటి ఫుట్‌బాల్ ఆటగాళ్ళు) డాక్టర్ స్వామినాయుడు కుటుంబానికి చెందినవారు.

ఈ సంవత్సరపు టోర్నమెంటు ప్రారంభోత్సవానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్ వి. సంసిరహం అధ్యక్షత వహించగా జిల్లా జడ్జి శ్రీ బండి రామమోహనరావు శాస్త్రి గారు నారికేళం గ్రద్దలు చేసి ప్రారంభోత్సవం జరిపారు.

సభికులకు శ్రీ తన్నీరు బుల్లయ్యస్వాగత పలికారు.

సర్వీసెస్‌పై మోహన్ బగన్ గెలు

బొంబాయి, ఏప్రిల్ 16: నేడిక్కడ గోల్డ్‌కప్ పోటీటోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో మోహన్‌బగన్ (కలకత్తా) సర్వీసెస్‌ను 1-0 గోలుతో ఓడించివేసింది.

సెంట్రల్ రైల్వే (నిరుటిజేతలు), నార్త్ రన్ రైల్వే (గోరఖ్‌పూర్)ల క్వార్టర్ ఫైనలు మ్యాచి చెరి ఒక గోలుతో "డ్రా" అయినది.

10వ చెస్‌గేము "డ్రా" పెట్రోశ్యాన్ ప్రతిభ

మాస్కో, ఏప్రిల్ 16 ప్రస్తుతం ఛాంపియన్ బొట్వినిక్‌కు, పెట్రోశ్యాన్‌కు జరుగుతున్న ప్రపంచ చదరంగపోటీలో మేడ 10వ గేము 43వ ఎత్తు దగ్గర "డ్రా" అయినది.

ఆదివారంనాడు తొమ్మిదవగేము "డ్రా" అయినది.

మొత్తం 24 గేములు జరుగవలసివున్నది. ఇప్పటికి పెట్రోశ్యాన్ పదున్నర పాయింట్లు, బొట్వినిక్ నాలుగున్నరపాయింటు సంపాదించివున్నారు.

శస్త్రపరికరాల ఫ్యాక్టరీ: ఉక్కు వినియోగం

మద్రాసు, ఏప్రిల్ 15: పెయింధామస్‌మువుల్ సమీపాన నందంబాకంవద్ద నెలకొల్పబడనున్న శస్త్రచికిత్స పరికర కర్మాగారంలో ఉత్పత్తిసాటినా రు 2½ రు కోట్ల విలువకు జరుగగలదని ప్రాజెక్టు నిర్వాహకులు శ్రీ హెచ్. జి. వి. రెడ్డి మొన్నజరిగిన విలేకరులగోష్ఠిలో చెప్పుకొచ్చారు. దీనితో దేశవనరులలో సుమారు 60-70 శాతం తీరినట్లవుతుందన్నారు. ఉత్పత్తి ఖర్చు చాలా అనుకూలంగా వుండగలదని, సామాన్య ధరలు క్రమంగా నిర్ణయించబడవలసి వున్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టు చాలా కలిసివచ్చేదిగా వివరించారు. స్టెయిన్‌లెస్‌స్టీల్, కార్బన్ జుడు స్టీల్. అని రెండురకాల ఉక్కు ఇచట ఉపయోగించబడగలదని అన్నారు, ఈ కర్మాగారంలో జరిగే ఉత్పత్తివిషయంలో చెప్పదగిన విశేషం "ఫినిషింగ్" అని తెలియజేశారు. ఈ కర్మాగారానికి సంబంధించిన చిన్న చిన్నసహాయ పరిశ్రమలు ఈ పరిసరాలలో వృద్ధికాగల అవకాశాలు ఇంచుమించు లేవనిచెప్పవచ్చునన్నారు ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ కోయిల్‌పిళ్లైతూత్తుకుడి వేడతారని, వారి స్థానంలో శ్రీ కరుంబయ్యపసారని చెప్పారు.

ఈ కర్మాగారస్థాపనకు నిర్వహణకు. సహాయపడేందుకు అప్పుడే ఇద్దరు రష్యన్ నిపుణులు వచ్చి కేంద్ర సంస్థలో చేరారని శ్రీ రెడ్డి తెలిపారు.

బందరులో బంగార్ దుకాణాలు బంద్

బందరు, ఏప్రిల్ 15: నేటి ఉదయం స్థానిక బులియన్ ప్రముఖ వర్తకుల ఇండ్లు ఎక్సైజు, కస్టమ్సు అధికారులు సోదా చేయటం ప్రారంభించారు. ఆందుచేత ఈ బులియన్ వ్యాపారస్థులు అంతా తమ అంగళ్లు మూసివేశారు.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50వ.పై 1రూ॥ లేక 2 రూ॥ వొప్పున ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD., (40), Qutab Road Delhi.

బహిరంగ వేలము

పైప్‌రైటర్లు, పనికిరాని చెత్తకాగితము మరియు ఖాళీ టిన్‌పుడ్‌పెట్టెలు, డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోసల్స్, 10, మౌంట్ రోడ్, మద్రాసువారిఆఫీసువద్ద తేదీ 22-4-63 మ॥ 3 గంటలకు బహిరంగవేలమందు అమ్మబడును.

కార్పొరేషన్ కొత్త కమిషనర్

మద్రాస్. ఏప్రిల్ 16 శ్రీ గులాం హమ్మద్ భాషా నిన్న మద్రాస్ కార్పొరేషన్ కమిషనరుగా శ్రీయం. యస్. రాజేంద్రన్‌నుండి చార్జీ తీసుకున్నారు. కార్పొరేషన్‌కు ప్రస్తుత కొత్తవారుగాను, శ్రీ కోగడ మూడు సంవత్సరాలపాటు సరుగా పనిచేసి వున్నారు.

నైజాం కుమార్తె దివాళా

శ్రీమతి మసూదున్నీసా బేగం ఇన్సాల్వెన్సీ దరఖాస్తు

హైదరాబాద్, ఏప్రిల్ 15: నైజాం కుమార్తెలలో నొకరైన శ్రీమతి మసూదున్నీసా బేగం తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించగోరుతూ సిటీసివిల్‌కోర్టు ఫస్టు అడిషనల్ చీఫ్‌జడ్జి కోర్టులో అర్జీదాఖలు చేశారు.

కింగ్‌కోఠిరోడ్డు 'మసారత్ మంజిల్'లో వుంటూ వుండే ఈమె అర్జీలో ఇలా తెలుపుతున్నారు: 'నైజాం కుటుంబనిధి నుండి అలవెన్సుగా రు 3000లు, సొదరు ఖర్చుల నిధిలో మదుపుపెట్టిన వాటాలపై వడ్డీద్వారా రు 500లు వచ్చేది. సివిల్ ప్రొసీజరు కోడ్ శెక్షన్ 60 (యస్) క్రింద వీటిని జప్తు చేయుటకు వీలులేదు.

అనేకమంది బుణదాతలు దావాలువేసి సివిల్‌కోర్టుద్వారా డిక్రీలు పొందివున్నారు ఒక సందర్భంలో శుక్రవారమునాడు నా ఆస్తి జప్తుకూడా జరిగింది.

కనుక, నామెహర్ తాలూకు నైజాం వద్ద వున్నారు రు 50 వేలు (ఇ. బి. రు 42,857లకు సమానం)తో సహా హర్ పర్వర్ అగర్వాల్, నాభార్య శకుంతలాబాయికి రు 1,60,000లకు పూర్తి పరిష్కారము క్రింద రు 80 వేలు చెల్లించవలసింది. నైజాం అర్థిక సలహాదారునివద్ద రు 14,089,21లు మాత్రము నిల్వవుంది. వాస్తవమైన బుణదాతలకు ఇచ్చి పరిష్కారముచేసే నిమిత్తము ఈ మొత్తము కోర్టువారి ఆధీనము చేయుటకు నాకెట్టి అభ్యంతరములేదు."

అర్థీదారు 8 బుణాలను పూర్తిగాను 8ని కొంతవరకు అంగీకరించి 9 పద్దులను బినామావని చెప్పి నిరాకరించారు. ఇందులో వాటావరకు ప్రామిసరీనోట్లమీద తెచ్చినవి వున్నాయి. వచ్చుకున్న బాకీ పద్దులలోకల్లా పెద్దది కానర్‌పట్టాకు చెందిన భగవాన్ దాస్‌కు ఇవ్వవలసిన రు 55 వేలు. బినామా అనిచెప్పి నిరాకరించిన వానిలో అనిరుద్ధా పర్వద్‌గుప్తా ఇవ్వాలంటూన్న లక్ష రూపాయలు వున్నాయి.

సివిల్‌కోర్టులో ఆమె దాఖలయిన దావాలు సమస్లో వున్నాయి.

శ్రీయుతులు యస్. నరసింహయ్యంగార్కు, లక్ష్మీడ్ అహమ్మద్, సయ్యద్ అజీముద్దీన్ అర్థీదారు తరపున హాజరవుతున్నారు.

దొంగనోట్ల కేసు:

మద్రాస్‌లో దొంగనోట్ల మార్పుకు జరిగిన కృషి

మాజిస్ట్రేటు కోర్టులో మొదటి అప్రూవర్ రాజు వివరణ

మదరాసు, ఏప్రిల్ 16

బిళ్లారిలో నోట్లను అచ్చువేయడానికి ముద్రణాయంత్రం కొనుగోలు, ఆ దరిమిలా జరిగిన వ్యవహారాలను నేడు 8 వ రాజధాని మాజిస్ట్రేటు శ్రీ కె. ఎస్. శంకరలింగంగారి ముందు అంతరరాష్ట్ర పండరూపాయల దొంగనోట్ల కేసులో మొదటి అప్రూవరు నారాయణస్వామిరాజు వివరించారు.

మద్రాస్‌నగరంలో నోట్ల మార్పుకోసము జరిగిన కృషి కూడా అప్రూవరు వెల్లడించారు.

సాక్ష్యములో అప్రూవరు ఇలా చెప్పాడు "బళారిలో ముద్రణయంత్రము పెడిపోయిన తరువాత సుబాన్ (ఎ-6) మరో యంత్రం కోసం ఏర్పాటు చేశాడు. పని మొదలు పెట్టే నిమిత్తం బళ్లారికి రావలసిందిగా అతను అప్రూవరకు వ్రాశాడు. ఆ ప్రకారంగా అప్రూవరు బళ్లారి వెళ్ళి నరసారి సుబాన్ ఇంటికి వెళ్ళాడు. నోట ముద్రణకు జరిగిన ఏర్పాట్లను సుబాన్ చెప్పాడు. సుబాన్ ఇంటికి సమీపముగా బాబునాయుడు (ఎ-8) తీసుకొని వెళ్ళిన ఇంటిని ఈ పనికి నిర్ణయించారు. ముద్రణయంత్రమును చూచాను. సుబాన్ దీనిని రు 4500లకు బాగల్‌కోటేలోకొన్నట్లు బాబునాయుడు చెప్పాడు.

సోమురెడ్డి (ఎ-7) 1962 జనవరి 29న బళ్లారి వచ్చాడు. అయన వచ్చేవరకు నాకు పని ఏమీలేదు. బాబునాయుడు, సుబాన్ ఎన్నికలపనిలో నిమగ్నమై వున్నారు. ప్రింటరు కరీం (ఎ-5)కు వ్రాశాము, సోమురెడ్డి వారం రోజులకు వస్తాడనగా అతను వచ్చాడు. కరీం, ఆ పూవరు సహాయంతో యంత్రాలను అమర్చాడు, కూర్చాడు. ఈ పని జరుగుతూ వుండగా సుబాన్, బాబునాయుడు అనేకసార్లు వచ్చి చూచేవారు. సన్నివోలు పూర్తి అయిన తరువాత మంచిరోజుచూచి పని ప్రారంభించాలని కరీంకు, తనకు సోమురెడ్డి చెప్పారు. రెండురోజుల అనంతరము పని ప్రారంభమైంది. సోమురెడ్డి బళ్లారిలో ఒకహోటల్లో వుండేవారు. ముద్రణ బళారిలో జరిగింది.

పూజా కార్యక్రమం

హోటల్ రిజిస్టరును అప్రూవరకుచూపించగా ఆయన సోమురెడ్డి మకాముకు సంబంధించిన రికార్డును గుర్తించారు. 'వంతులు' అని సోమురెడ్డి ఎందుకు సంతకంచేశాడని అడుగగా ఆయన అనలుపేరు ఎప్పుడూ ప్రసేరుగాదని 'బి. ఎస్. రెడ్డి' 'వంతులు' అనేపేర్లు వ్రాసేవాడని అప్రూవరు చెప్పాడు.

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు: "పని ప్రారంభమైనవాడు సోమురెడ్డి మూడవసారి పూజ జరిగింది. బాబునాయుడు టెంకాయి, నిమ్మకాయలు, పళ్లు, కర్పూరము తీసుకొని వచ్చాడు. మర్నాడు పూజ జరిగింది. సోమురెడ్డి ఆచ్ఛాదనపై సుబాన్ తదితరులు పూజకు వచ్చారు. వెంటనే సోమురెడ్డి బ్లాకులను యంత్రముపై వుంచి రేడియో బాండ్ పేరు అందించారు. కరీం యంత్రమును నడిపాడు గంటకు 60 కాగితాలు అచ్చు అయ్యాయి. ఆసమయంలో అప్రూవరు అచ్చు అయిన కాగితాలను ఆరబెట్టేవారు. 1962 ఫిబ్రవరి 20 వరకు ముద్రణ జరిగింది, ఎన్నికలలోగా పని పూర్తికావాలని సోమురెడ్డి చెపుతూవచ్చారు.

బాబునాయుడుతోకూడా మద్రాసునుండి వచ్చిన మాంసవ్యాపారి బాద్‌షాకూడా నోట్లను ముద్రించడము చూచాడు. బయట తాళము వేసివున్న ఇంట్లో లోపల ముద్రణ జరిగేది. తాళముచెవి బాబునాయుడుదగ్గర వుండేది. మొత్తము 3333 నోట్లు అచ్చువేశారు. నంబర్లు వాటరుమార్కు వేయవలసివుంది. ఇందుకు అనంతరమైన పరికరాలు తన గ్రామంలో వున్నాయని సోమురెడ్డి చెప్పారు. ఈ పని రహస్యముగా జరుపవలసినందుగ నోట్లను తనవెంట తీసుకొని వెడతానన్నాడు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దన్నాడు. సోమురెడ్డి 'నోట్లను తీసుకొని వెళ్లిపోవచ్చని బాబునాయుడును హెచ్చరించాను.

1962 ఫిబ్రవరి 21 ఉదయం సోమురెడ్డి నోట్లను హోటలు గదికి తీసుకొని వెళ్లాడు. సోమురెడ్డి నోట్లను హోటల్‌కు తీసుకొని వెళ్లినట్లు ఆ ఉదయం కలుసుకున్నప్పుడు కరీంకూడా ధృవపరచాడు. ఆ తరువాత సోమురెడ్డి ముద్రణ జరిగిన చోటుకువచ్చాడు. 'నోట్లు' తీసుకొనివెళ్లిన విషయం గూర్చి ఏమీ అడుగలేదు. బ్లాకులు, నోట్లుతీసుకొని సోమురెడ్డి ఆ మర్నాడు బళారినుండి వెళ్లిపోయాడు. మొదట సోమురెడ్డి మద్రాస్‌కు టిక్కెట్టుకొన్నాడు. కాని దానిని విజయవాడకు మార్చాడు కరీంకూడా తాడిపత్రి వెళ్లాడు. శ్రీ మంగారావలసింది గా చెప్పి సుబాన్ అతనికి రు 20 లు ఇచ్చాడు.

నోట్లు అచ్చువేసినచోట నేను ఒక్కడినే మిగిలాను. పదిరోజులవరకు కరీంగాని, సోమురెడ్డిగాని తిరిగిరాలేదు. ఇంటికి తాళాలు వేసి, తాళముచెవి సుబాన్‌కు వప్పగించి మద్రాస్ వెళ్లి కొద్దిరోజుల్లో వస్తానని చెప్పాను. నన్ను సోదా చేయవలసిందిగా బాద్‌షాకు చెప్పాడు. ఆ మర్నాడు నాకు బాద్‌షాకు రు 50 లు చొప్పున ఇచ్చారు. సోమురెడ్డి, కరీంలతో కలిసి త్వరలో తిరిగి వస్తానని చెప్పాను.

మద్రాసు చేరిన తరువాత వెంటనే రావలసిందిగా సోమురెడ్డికి వ్రాశాను. మార్చిలో కోలోలు సోమురెడ్డి మద్రాస్ వచ్చాడు. నంబరు వాటరుమార్కులు వేయడంలో సగము నోట్లు తెడేసో యాయని చెప్పాడు.

మిగిలినవానిలో 750 నోట్లు సుబాన్‌కు ఇచ్చానని తరవాత సోమురెడ్డి నరసింహులుచెట్టి (ఎ-9) తాను (అప్రూవరు) వంచుకోవాలని అంగీకరించమన్నాడు.

విరామము అనంతరము కోర్టు సమావేశమైనప్పుడు సాక్ష్యమిస్తూ అప్రూవరు ఇంకా ఇలా చెప్పారు. 'సోమురెడ్డి బళారివెళ్ళి వప్పందము ప్రకారము 750 దొంగనోట్లను సుబాన్‌కు ఇచ్చాడు. ఈలోగా నోటు కొనేవారికోసము నాతుకు తున్నాడు బ్రోకరు కన్నన్ పరిచయము చేసిన యూసఫ్ సహకారముతో మిల్లాపూర్‌లో టి. ఆర్. కృష్ణస్వామి (ఎ-3)ని కలుసుకున్నాను నేను కన్నన్, ఎ-3, గోవర్నుండ్ అనే అయన సోమురెడ్డి కలుసుకొని మాటాడేందుకు రాజమండ్రి వెళ్లాము. గోదావరి స్టేషన్‌లో కలుసుకోవలసిందిగా ముందు సోమురెడ్డికి టెలిగ్రాం ఇచ్చివున్నాము. ఆయన రాలేదు. రెండురోజులు రాజమండ్రిలో హోటల్లో వున్నాము. సోమురెడ్డి రానందున మద్రాస్‌కు తిరిగివేశాము. ఇదంతా 1962 జూలై లో జరిగింది.

తరువాత కొన్నిరోజులకు కృష్ణస్వామి (ఎ-3) రు 500, కనిటంకు ప్రయాణ ఖర్చులు ఇచ్చి 100 దొంగ వందరూపాయల నోట్లు తీసుకొనిరావలసిందిగా, కోరాడు యాడు దొంగనోట్లకు ఎ-3 ఒక వంద రూపాయలు ఇచ్చేట్టు వప్పందము కుదిరింది. రాజమండ్రి వెళ్లిన తరువాత సోమురెడ్డి మద్రాస్ వెళ్ళినట్లు తెలిసింది. అందువలన మద్రాస్‌కు తిరిగివచ్చాను. సోమురెడ్డి మా ఇంటికి (అప్రూవరు) వచ్చి సుబాన్‌కు 750 నోట్లు ఇచ్చినట్లు చెప్పాడు. వానిని బళ్లారిలో మార్చుటకు యత్నించవద్దని చెప్పినట్లుకూడా తెలియజేశాడు,

ఆనుమాడు ఎ-3 రు 500 లు ఇచ్చి నోట్లు తెమ్మన్నాడు. సోమురెడ్డినుండి 10 వేల విలువగల నోట్లు తెచ్చి ఎ-3 కి ఇచ్చాను. ఆతరువాతలోజున ఎ-3 రు 600 ఇచ్చాడు. దానిని సోమురెడ్డికి ఇచ్చాను. రెండు రోజుల అనంతరం ఎ-3 నుండి మరో 900 సోమురెడ్డికి ఇచ్చాను. ఎ-3 నుండి మిగిలిన రూపాయలు 1300 లు సమాధానపరిచి నన్ను తీసుకోవలసిందిగా చెప్పాడు. సోమురెడ్డి మద్రాసునుండి వెళ్లేముందు 36 దొంగనోట్లను ఇచ్చాడు. బళ్లారిలో తీసిన రెండు వందరూపాయల నోట్ల ప్రూఫులు, అయిదు అయిదు రూపాయలనోట్ల ప్రూఫులుకూడా ఇచ్చాడు. వీటన్నింటిని ఇంటి అటకమీద వుంచాను. కృష్ణస్వామి దగ్గరకు ఇంకోకసారివెళ్లి మిగిలిన రు 1300 లు ఇవ్వవలసిందిగా అడిగాను ప్రేమచంద్ అనే వానిని అప్పు అడిగినట్లు, వారము రోజులలో ఇస్తానని చెప్పాడు.

'నాదార్' (వ్యక్తి) వున్న సోమురెడ్డి వానినట్లు చెప్పబడే ఒకలేఖను అప్రూవరు కోర్టులో చదివాడు. ఆ వ్యక్తి ఎవరని అడుగగా అది ఎ-3 కృష్ణస్వామికి సంకేత నామమని చెప్పాడు. కృష్ణస్వామి కులానికి 'ఆయ్యర్' బ్లోకరు కన్నన్ సహకారముతో నోట్లను విక్రయించుటకుగాను అంబత్తూరులో నాదార్‌ను కలుసుకొనుటకు యత్నించినట్లు చెప్పాడు ఈ నాదార్ ఎవరని అడుగగా ఈయన నాదార్ కులము డేనని చెప్పాడు.

అంతటితో విచారణ నాటికి ముగిసింది.

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ సి. కే. భట్టాచార్య ఈ క్రిందివారితో అత్యవసర సలహాసంఘాన్ని ఏర్పాటుచేశారు.

(1) శ్రీ ఎల్. ఎన్. ఘోకాన్ (అస్సాం టిబ్యూన్) (2) శ్రీ తుషారకాంతిఘోష్ (అమృత్‌బజార్ పత్రిక) (3) శ్రీ సి. కె. భట్టాచార్య (జనసేవక్) (4) డా. సచిన్ సేన్ (ఇండియన్ నేషన్) (5) శ్రీ మనోజ్ హాన్‌మ్ శా (కలింగ) (6) శ్రీ ఎస్. ఎస్. ఘోష్ (సాయిసీర్) (7) శ్రీ ఎస్. డి. శ్రీవాస్తవ (భారత్) (8) శ్రీ రణబీర్‌సింగ్ (డెయిలీ మిలాప్) (9) శ్రీ పి. జె. క్రాస్ లాండ్ (స్టేట్స్‌మన్) (10) శ్రీ విశ్వబంధు గుప్త (డెయిలీ తేజ్) (11) శ్రీ ఖుష్వంత్ గిరామి (బిస్కిక్‌సాదీ) (12) శ్రీ లాభ్‌సింగ్ వారంగ్ (పత్) (13) శ్రీ ఎస్. మార్‌గాన్‌కర్ (హిందూస్థాన్ టైమ్స్) (14) శ్రీ ఎ. నారాయణన్ (లింక్) (15) శ్రీ పి. కె. జైన్ (నవభారత్ టైమ్స్) (16) శ్రీమతి ముకుల్ ముఖర్జీ (మహిళా ప్రగతికి ఎఫ్ పద్).

వివాహం

మద్రాస్, ఏప్రిల్ 15: జమిందారు, ఎస్. పి. సి. సిండికేటు (కాకినాడ) యజమాని శ్రీ పట్టాభిరామన్న 12 వ తేదీ శుక్రవారం రాత్రి 3-57 లకు తమ ద్వితీయ కుమార్తె చి॥ సా॥ రాజేశ్వరిని పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ కావరస్తులు, జమీందారు, ప్రజావ్యాది లక్ష్మయ్యనాయుడిగారిదౌహిత్రుడు, లేటు శ్రీ వెంకట్రామ శాస్త్రి కుమారుడు చి॥ వెంకట లక్ష్మీ నరసింహారావుకు ఇచ్చి వెంగ్రామంలో వివాహం జరిపించారు. అనేక మంది బంధుమిత్రులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, ఏప్రిల్ 17: హైకోర్టు ప్రాంతీయగువ్వ, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు.

బంగాల్ పొడవరి బియ్యం	75/81
1. సన్నబియ్యం	63/74
2. దొడ్డుబియ్యం	49/52.50
3. తక్కువ బియ్యం	49 53

అధికారభాషా బిల్లుకు జైప్రకాశ్, మున్షీల మెప్పు

ప్రధాని హామీలకు అనుగుణంగానే ఉన్నదని టి.టి.కె., సుబ్రహ్మణ్యం సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ, స్వతంత్రపార్టీ ప్రముఖుడు శ్రీ కె. ఎం. మున్షీ గతవారం లోక్‌సభలో ప్రవేశపెడించబడిన అధికారభాషాబిల్లును మెచ్చుకొన్నారు.

దానికి ప్రాతిపదికగా ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం చూపుతూ, గొడవ చేస్తున్న వారిని ఆ ఉభయులూ నిశితంగా విమర్శించారు.

నిన్న జరిగిన మద్రాస్ కాంగ్రెస్ పార్లమెంటుసభ్యుల సమావేశంలో మంత్రులు టి. టి. కృష్ణమాచారి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం బిల్లు ప్రధాని ఇచ్చిన హామీలకు అనుగుణంగానే వున్నదనీ, కనుక దానిని అంగీకరించవలసిందిసభ్యులను కోరినట్లు తెలిసింది.

పదేండ్లతర్వాత పరిస్థితిని పరిశీలించే సంగతి నివేదికపై రాష్ట్రపతి చర్యతీసుకొనటానికిముందు రాష్ట్రశాసనసభలను సంప్రదించాలన్న నిబంధన ఒకటి బిల్లులో చేర్చాలనే భావం ఈ సమావేశంలో వ్యక్తమయినట్లు తెలిసింది.

ఇతర హిందీయేతరరాష్ట్రాలవారు కూడా వేరేగ సమావేశమై ఈబిల్లుపై చర్చ జరిపారు.

పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష సర్వసభ్యసమావేశం ఈ బిల్లుపై చర్చకుగాను 19-న జరుగనున్నది. అప్పుడు సభ్యులు వారివారి అభిప్రాయాలను యథేచ్ఛగా వెల్లడించవచ్చునని, 23 న పార్లమెంటులో ప్రారంభమయే చర్చలో మాత్రం వారు పార్టీ క్రమశిక్షణకు లోబడివుండవలసివుంటుందని తెలిసింది.

జైప్రకాశ్, మున్షీల ప్రకటనలు

శ్రీ జైప్రకాశ్ నారాయణ ఈ బిల్లుపై చేసిన ప్రకటనలో, హిందీని అధికారభాష చేయటంలో ఎంతో ప్రాముఖ్యం ప్రాలుచూపిక చూపిందని విమర్శించారు. ఈ బిల్లు గతంలో చూపబడిన నిర్లక్ష్యాన్ని పరిహరించటానికి ప్రయత్నిస్తున్నది. హిందీవాదులకూ తద్వ్యతిరేకులకూ కూడా ఇందులో చాలా లోట్లు కనిపించవచ్చు. కాని విదానంగా ఆలోచిస్తే వివిధదృక్పథాలను సమన్వయించటానికీ, రాజ్యాంగం ఆదేశాలను చాలావరకూ ఆచరణలోపెట్టటానికీ దేశీయ వ్యవహారాలమంత్రి శాయశక్తులా కృషిచేశారని స్పష్టంగా అవుతుంది.

కనుక ఈ బిల్లు దేశమంతా బలపరచదగినట్టిది. చాలా వైపులనుంచి ఒత్తిడిరావటం బిల్లులో కొన్నిమార్పులు జరగటం సంభవమే. అయినా మొత్తంమీద దీనిద్వారా పురోగతి పడుతుందనీ, దానిపై కట్టడం లేస్తుందనీ ఆశించవచ్చు.

బిల్లు ప్రతిపాదన సందర్భంలో లోక్‌సభలో సోషలిస్టు, జనసంఘాల సభ్యుల వైఖరిని విమర్శిస్తూ శ్రీ జైప్రకాశ్ ఇట్లా అన్నారు: సున్నితమైన ప్రజాస్వామ్యాన్ని ధ్వంసంచేయటం వారి లక్ష్యంకాకపోయినట్లయితే, ఆశయాలను నెరవేర్చుకోవటానికి అవలంబించేపద్ధతుల విషయంలో వారు చాలా జాగ్రత్త వహించాలి. సహనం, ఇచ్ఛిష్టుకొనే వైఖరీ లేకపోతే ప్రజాస్వామ్యం మనలేదు. భాషా సమస్యకూ మతానికి ముడిపెట్టడం కూడా చాలా తప్పు హిందూ మతానికి హిందీభాషకూ సంబంధం ఏమీలేదని హిందీ ఉత్సాహులు గ్రహించాలి.

లోక్‌సభలో గలభాసందర్భంలో ఎంతో ఓర్పు సహనం, నిగ్రహం ప్రదర్శించినందుకు సభాపతి సర్దార్ హుకుంసింగ్‌ను శ్రీ జైప్రకాశ్ ప్రస్తుతించారు.

శ్రీ కె. ఎం. మున్షీ ప్రకటన ఈ విధంగా వుంది: ప్రస్తుతం లోక్‌సభ ముందున్న అధికారభాషా బిల్లు విషయంలో అనుకూల ప్రతికూల వర్గాలు రెండింటిలోనూ కొందరు అతి తీవ్రధోరణి వహించడం ఎందుకో నాకు అర్థం కావటంలేదు. 1965 తర్వాత పదేండ్లలో అధికారభాషగా హిందీకి విశేషవికాశం కల్పించబడుతోంది. 1965 తర్వాతకూడా అధికారంగా ఇంగ్లీషు కొనసాగటానికి వీలు కలుగుతున్నది. ఇది నిజానికి ఉభయవర్గాలను తృప్తిపరచాలి. ప్రస్తుత పరిస్థితిలో ఈ భాషావివాదాన్ని పరిష్కరించటానికి ఇదే సముచితమైన మార్గం. ఈ బిల్లుద్వారా ప్రతిపాదితమయే మార్పు ప్రకారం, హిందీయేతరులు సమ్మతించేవరకూ ఇంగ్లీషును ఎత్తివేయటం జరగదని నా నమ్మకం. హిందీ జాతీయభాష అయినతర్వాత కూడా అలనే జరగదు. ప్రపంచ భాషాణాలో ఇంగ్లీషును ఎత్తివేయటాన్ని దుస్సాధ్యం చేస్తాయి.

ఈ పరిస్థితులలో హిందీకి అనుకూల ప్రతికూల వర్గాలవారు పూర్వపు పట్టు పట్టటం అనుచితం ముఖ్యంగా ఈ ఆవాంతర పరిస్థితిలో దేశక్షేమానికి భంగం కలిగించే పనికి పూనుకోరాదని ప్రతికూలురను కోరుతున్నాను.

ప్రాణాంతకమైన దైవదర్శనం

కడ్డలూరు, ఏప్రిల్ 15, బకస్త్రీ, 12 ఏళ్ల బాలుడు నేడు విద్యుదాఘాతంవల్ల మరణించారు. నెల్లికుప్పంలోని భూలోకనాథార్ దేవాలయాలలో విద్యుత్తంత్రి తగులుకొని వీరి ప్రాణాలు పోయినాయి.



రు 5 లోపు శిస్తుచెల్లించే రైతాంగం పొదుపుపథకంనుంచి మినహాయింపు

నిర్బంధపడిపాజిట్ పథకం మొత్తంలో రాష్ట్రాలవాటా రు 35 కోట్లుగా నిర్ణయం

కిరసనాయిలు మీద, అధికలాభాలమీద పన్నులు తగ్గిస్తూ ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

సంవత్సరానికి 5 రూపాయలలోపు శిస్తు కడుతున్న రైతాంగం నిర్బంధపు పొదుపుపథకంక్రిందకు రాదని, సాలుకు రు. 1500 ల లోపు ఆర్జనవున్న వారికి, ప్రావిడెంటుఫండు మొదలైన నిధులక్రింద 11 శాతం చొప్పున కడుతూ, రాబడిపన్ను పడనిస్థాయిలోని జీతాలవారికిగూడా ఈ పథకం వర్తించదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

నిర్బంధపు డిపాజిట్ పథకంక్రింద భూమిపన్ను కట్టేవారు చెల్లించే మొత్తాలన్నీ రాష్ట్రాలకు జమచేస్తామని, అతితరవర్గాల వలన వసూలయ్యే మొత్తాలను కేంద్రం తీసుకుంటుందనికూడా అయన ప్రకటించారు. ఈ పథకంక్రింద వస్తుందని చేసిన మార్పులవల్ల 60 కోట్లరూపాయల మాత్రమే లభిస్తుందని, అందులో 35 కోట్లు రాష్ట్రాలకు పోగా కేంద్రానికి 25 కోట్లుమాత్రమే మిగులుతుందన్నారు.

కిరసనాయిలు పై పన్ను తగ్గింపు

లోక్‌సభలో పైనాన్సుబిల్లును ప్రతిపాదించేముందు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కిరసనాయిలుమీద ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు సభవారికి తెలియజేశారు. అట్లాగే కంపెనీల రాబడిపన్నుమీద సర్‌చార్జీని, సూపర్ ప్రాఫిట్ పన్నురేటును గూడా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కిరసనాయిలకు సంబంధించి నంతవరకు ఎర్ర కిరసనాయిలు లేక నాసిరకం కిరసనాయిలు మీద ఎక్సైజ్ సుంకాన్ని 50%, తెల్ల కిరసనాయిలు లేక మేలిరకం కిరసనాయిలుమీద ఎక్సైజ్ సుంకాన్ని 20% తగ్గించారు.

ఈ విషయాన్ని గూర్చి ఆయన తమ ప్రకటనలో ఇట్లా అన్నారు: కిరసనాయిలు మీద పన్ను పెంచడంవల్ల బీదజనం దెబ్బతింటారు. అది ప్రభుత్వానికిగూడా తెలుసు. అయినా, ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవలసి వున్న అవసరాన్ని పురస్కరించుకొని, విదేశీ ద్రవ్యం అవసరాలను పురస్కరించుకొని ఈ పన్నును అధికంచేయక తప్పదని నేను పూర్వమే మనవి చేసుకొని వున్నాను. అయితే, బీదతరగతి జనానికి కొన్ని రాహితీలు కల్పించాలన్న ఉద్దేశంతో, ఇప్పుడు ఇతోపూర్వం విధించిన పన్నుసుంకాలతగ్గిస్తున్నాను. తక్కువరకం కిరసనాయిల మీద పన్నును 50% తగ్గిస్తున్నాను. మంచిరకం కిరసనాయిలమీద పన్నును 20% తగ్గిస్తున్నాను. ఇందువల్ల ప్రభుత్వం ఆదాయం 11 కోట్లు తగ్గుతుంది. ఇంతకంటే తగ్గించడం అందువల్ల వాచేత కానిపని. ఇప్పుడు తక్కువరకం కిరసనాయిలు కిలోలీటరు 1 కి 54 రూపాయలు, మేలిరకం కిరసనాయిల కిలోలీటరు 1 కి రు. 27 తగ్గుతుంది. సీసాల లెక్కనైతే (సీసా అనగా 4½ లీటరు) తక్కువరకం కిరసనాయిలు సీసా 1 కి 4 నయాపైసలు, మేలిరకం కిరసనాయిలు సీసా 1 కి 2 నయాపైసలు తగ్గుతుంది."

నిర్బంధపు డిపాజిట్టు; సూపర్ ప్రాఫిట్ పన్ను

ఆతర్వాత ఆర్థికమంత్రి నిర్బంధపు డిపాజిట్ బిల్లు, సూపర్ ప్రాఫిట్స్ పన్ను బిల్లులను గురించి మాట్లాడి, వాటిల్లోగూడా కొన్ని సవరణలు ప్రకటించారు. రైతులకు సంబంధించినంతవరకు, వారిలో అధికులు బీదవారు గనుక పాలుకు 5 రూపాయలలోపు శిస్తుకడుతున్నరైతులను నిర్బంధంగాపొదుపుచేయవలసిన పథకంక్రిందకురాకుండా బిల్లునుసవరించదలచుకున్నామని అట్లాగే జీతాలు తెచ్చుకునే ఉద్యోగుల విషయంలో పాలుకు 1500 రూపాయలు సంపాయించేవారు, ప్రావిడెంటుఫండు మొదలైనవి కడుతూ, రాబడిపన్నుపడని జీతాలవారుగూడా ఈ పథకం నుంచి మినహాయింపబడతారని చెప్పారు. పట్టణాలలో ఆస్తులుకలవారి విషయంలో ఆదాయంమీద పన్నులు కడుతున్నవారు వుంటే వారి ఈ ఆస్తులమీదవచ్చే ఆదాయం ఎట్లాగూ, ఈ పన్ను మదింపులోకి వస్తుంది గనుక, వారినిగూడా ఈ నిర్బంధపు పథకం నుంచి మినహాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

అయితే రాబడిపన్ను కడుతున్నవారి విషయంలో మాత్రం ఎటువంటి మినహాయింపులు వుండవనీ, వారు ఇట్లా కట్టిన మొత్తాన్ని తిరిగి వారికి ఎట్లాగూ ఇచ్చివేయబడుతుంది గనుక, అదే ఒక సౌకర్యం అని శ్రీ మొరార్జీ వాదించారు. ఈ సందర్భంలో ఆయన ఇట్టి వారి విషయంలో ఒక్క సౌకర్యాన్ని ప్రకటించారు. ఈ నిర్బంధపు డిపాజిట్ మొత్తం, కొన్ని సందర్భాలలో గడువులోపలే తిరిగి ఇచ్చివేసే ఏర్పాట్లు చేస్తున్నామని, ముఖ్యంగా విదేశీయుల విషయంలో ఇది అధికంగా వర్తిస్తుందని చెప్పారు. దేశంలో ఉద్యోగాలలోవున్న విదేశీయులు దేశం విడిచిపోతున్నసమయంలో వారి జీతాలూకు ఈ మొత్తం వారికి ఇచ్చివేయబడుతుంది అన్నారు.

లాభాలమీద పన్నుల్లో కొన్ని రాహితీలు

సూపర్ ప్రాఫిట్‌పన్ను, కార్పొరేషన్ పన్ను వగైరాలనవాటిని గురించి మాట్లాడుతూ, మొరార్జీ ఇట్లా చెప్పారు: 'కొత్తపన్నులు వేయడంలో కార్పొరేట్ రంగం చేతుల్లో అభివృద్ధి పనులకు, అప్పుల తీర్మానానికి, డబ్బు తగలకుండాచేయవద్దని సభ్యులు సూచించారు. అట్టి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ సవరణలలో కొన్ని రాహితీలు చూపించదలచుకున్నాను. సూపర్ ప్రాఫిట్ పన్నుకు సంబంధించినంతవరకు, ఒక కంపెనీ మొత్తం ఆదాయంలో 10% మొత్తం మినహాయించిన అనంతరం మిగిలే మొత్తం మీదనే ఈపన్ను విధింపబడుతుంది. అందులోగూడా ఆ మొత్తం మదింపు సందర్భంలో తక్కిన కట్టవలసిన పన్నులను తీసివేయకముందు ఇందుకు మదింపు జరుగుతుంది. 1963-64 సంవత్సరంలో ఏమీ వుండదు. ఆ తర్వాతగూడా ఈ 10% వర్తించాలంటే కొన్ని షరతులు పాటింపబడాలి: (1) ఆ మొత్తాన్ని అప్పులు తీర్చడానికి (2) అదనపు అప్పులు అప్పులు కూర్చుకోడానికి (3) 6 శాతంకన్నా అధికంగా డివిడెండ్లు చెల్లించడానికి (4) నేను పేర్కొన్న పైపనులకు తప్ప, మరి ఇంకో అందుకు ఉపయోగించని రిజర్వు నిధిని ఏర్పాటు చేసుకోడానికి మాత్రమే వినియోగించాలి.

"రాబడిపన్ను సూపర్‌టాక్స్ పడని వర్తులను సూపర్ ప్రాఫిట్‌టాక్స్‌నుంచిగూడా మినహాయిస్తున్నాను. ఉదాహరణకు రాబడిపన్ను చట్టం 84, 101 సెక్షన్‌లక్రింద రిబేటు పొందడానికి అర్హమైన కొత్తపరిశ్రమలు, హోటళ్లుకూడా సూపర్ ప్రాఫిట్ టాక్స్ చెల్లించనవసరంలేదు. రాబడిపన్నుచట్టం 88 సెక్షన్‌క్రింద దానాలు, రక్షణనిధికి విరాళాలు ఇచ్చిన మొత్తంమీదగూడా రాబడిపన్ను వుండదు. సూపర్ ప్రాఫిట్‌టాక్సు మదింపు సందర్భంలో ఈ మొత్తాలను మినహాయించడం జరుగుతుంది.

అంతేగాక ఎగుమతివ్యాపారం లాభాల విషయంలో చెప్పిన రాహితీలు యథాలాగుగా మిగిలే మొత్తాలు, డివిడెండ్లు, రాయల్‌టీలు, విదేశీ బుణాలపై వడ్డీలు, విదేశీయులకు చెల్లించే జీతాలుగూడా ఈ పన్ను మదింపు సందర్భంలో ఆదాయం మొత్తంలోంచి మినహాయింపబడతాయి.

"చిన్న కంపెనీల విషయంలో 50 వేల రూపాయలు ఆదాయంలోంచి తీసివేసి, ఆతర్వాతనే పన్ను మదింపు మొత్తాన్ని ఆరాతీస్తారు.

అభివృద్ధి రిబేటు రిజర్వులలో భాగంగా వరిగణించడం జరుగుతుంది.

"విద్యుచ్ఛక్తి సరఫరా కంపెనీల విషయంలో, రిజర్వునిధుల నిర్మాణం విషయంలో నిర్బంధాలు విధింపబడిన కంపెనీలు, రిజర్వు భాతామ పెట్టవలసిన అవసరంలేదు.

"బ్యాంకుల విషయంలో రిజర్వునిధులకు జమచేసే అన్నిరకాల మొత్తాలను ఈ పన్ను మదింపు మొత్తంనుంచి తీసివేసి, ఆ తర్వాతనే పన్నునిధించబడుతుంది. అయితే ఇక్కడ రిజర్వు బ్యాంకు, ఆ నిధులకు ఆ బ్యాంకులు జమచేస్తున్న మొత్తాలు సహేతుకంగా వున్నట్లు ఒప్పుకోవాలి. అంతేగాక, ఆ మొత్తాలు అంతకీతం కూడు సంవత్సరాలలో జమచేసిన మొత్తాలలో అధికమైన మొత్తానికి మించి వుండకూడదు.

'వృత్తికి' సంబంధించిన కంపెనీల లాభాల పైసర్‌ఛార్జీని 20% నుంచి 10% తగ్గిస్తున్నాను.

"ఈ చేసిన అన్నిమార్పులవల్ల ప్రభుత్వానికి పన్నుందనుకున్న ఆదాయంలో 16 కోట్లు తగ్గుతుంది.

విదేశీయులకు సౌకర్యాలు

జీతాలు తెచ్చుకునేవారి విషయంలో పైనాన్సుబిల్లులో ఖర్చులవిషయమై విధింపబడుతున్న పరిమితులు దేశంలో ప్రభుత్వసంస్థల్లోగాని, ప్రైవేటు సంస్థల్లోగాని పనిచేస్తున్న విదేశీయులకు అనువర్తించవని శ్రీ మొరార్జీ తెలియజేశారు.

అంబత్తూరు పారిశ్రామికవాడ ప్రథమ విభాగంలో 'ఆటోమోబైల్ స్టార్టర్ స్విచ్‌ల ఉత్పత్తి'ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ గమనిస్తున్నప్పటి చిత్రం.

అంబత్తూర్ వద్ద పారిశ్రామిక పట్నం

రు. 4 కోట్లతో నిర్మాణం 1963-64 ఆఖరుకు పూర్తి

మదరాసు, ఏప్రిల్ 15: మదరాసుకు 8 మైళ్ల దూరంలో అంబత్తూర్‌వద్ద రు. 4 కోట్ల ఖర్చుతో ఒక చిన్నపారిశ్రామిక పట్నాన్ని రూపొందించటానికి రాష్ట్ర ప్రభుత్వము అమలుజరుపుతున్న ప్రాజెక్టు, నగరం చుట్టూ కోలాహలంగా కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు ఒకకొత్త సొయగాన్ని చేకూర్చింది.

ఈ ప్రాజెక్టు తొలిదశలో లఘుపరిశ్రమలకు రు 2½ కోట్లతో ఒకపారిశ్రామికవాడను పెద్ద, మధ్యరకపు పరిశ్రమలకు అభివృద్ధివరచబడిన ఫ్యాక్టరీస్థలాలను కల్పిస్తారు. ఈవని 1963-64 ఆఖరుకు పూర్తి కాగలదని అనుకుంటున్నారు.

ఈ తొలిదశకు కావలసిన 639 ఎకరాల స్థలాన్ని మదరాస్-ఆవడిరోడ్డుకు దక్షిణపు వైపున యిదివరకే సేకరించారు. పారిశ్రామికవాడలో లేదిక ఇంజనీరింగ్ పరిశ్రమలు 70 దాకా ఏర్పాటవుతాయి. ఒకదుజను రసాయనిక పరిశ్రమల, మరోదజను పండ్లపరిశ్రమలు గూడా నెలకొంటాయి. కార్మికుల సౌకర్యం కోసం చిన్నచిన్న నివసిగృహాలు నిర్మాణపరకు ఏర్పడతాయి.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు, పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. సభానాయకం యిరకొందరు ఉద్యోగులు యీ సాయంత్రం యీ స్థలాన్నిచూచి అక్కడ జరుగుతున్న పనిని గురించి తెలుసుకున్నారు.

శ్రీ వెంకట్రామన్, విలేకరులతో మాట్లాడుతూ, అంబత్తూర్ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు గిండీ పారిశ్రామికవాడను గూడా మించుతుందన్నారు.

ప్రభుత్వ ఆర్థిక సంపద వృద్ధికి ప్రత్యేక సంస్థ

టి. టి. కే. సూచన

మంత్రిత్వశాఖలతో తనకు అభిప్రాయభేదాలు లేవని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ప్రభుత్వపు ఆర్థిక సంపదను వృద్ధిచేయడానికి, అమూల్యమైన నిధులను ఉత్తమరీతిని తేబాయించడానికి ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచెయ్యడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థిక, రక్షణ కార్యక్రమ సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో చెల్లడించారు.

ఆర్థిక, రక్షణ కార్యక్రమ సమన్వయ శాఖ పద్దులను సభవారు ఆమోదించారు.

అంతకుముందు పద్దులపై చర్చను శ్రీ కృష్ణమాచారి ముగించేస్తూ, తన అజమాయిషీలోవున్న శాఖలపనిని గత యుద్ధకాలంలో బ్రిటన్‌లోను, అమెరికాలోను నిర్వహించేసారన్నారు.

భారతదేశంలో అత్యవసర పరిస్థితి అంతమొందినప్పటికీ ఆర్థికాభివృద్ధికృషిలోను, ప్రణాళికా రచనలోను ప్రభుత్వానికి తనశాఖ ఎలాయవడుతూ వుండగలదన్నారు.

ఆర్థికాభివృద్ధి కార్యక్రమ సమన్వయ సాధనశాఖ నిర్వహణ క్లిష్టతరమంటూ మంత్రివర్గ సచివాలయంలోని ప్రత్యేక ఆర్థిక సమన్వయశాఖ అత్యుత్తమకృషి నిర్వహించిందని ప్రశంసించారు.

విమర్శలంటే తనకు నిజంగా ఇష్టమేనని, అయితే నూటికి నూరుపాళ్లు లోపరహితంగా వుండడమనేది సాధ్యంకాని పని అని, పీఠాధిపతులకు లోపాలు లేకుండా జాగ్రత్తపడడమే లక్ష్యమని అన్నారు.

తనకూ, కొందరు మంత్రులకూమధ్య అభిప్రాయభేదం వచ్చినట్లు వెలువడిన వదంతులు గూర్చి శ్రీ కృష్ణమాచారి ప్రసంగిస్తూ తోటి మంత్రులందరూ తనకు సహకారమిస్తున్నారని, విదేశసహాయం విషయంలో ఆర్థికశాఖ మరీ సహకరిస్తున్నదని చెప్పారు.

ఆర్థిక రక్షణకార్యక్రమ సమన్వయశాఖ అవసరాలు చూడవలసిందని ఆర్థికమంత్రి ఆదేశించారని, ఆర్థికశాఖతో తనకెట్టి చిక్కులు లేవని వెల్లడియజేశారు.

రక్షణమంత్రి శ్రీ చవన్‌కు, తనకు అభిప్రాయభేదంవచ్చినట్లు కొందరు చేసిన అరోపణలు గురించి ప్రస్తావించి ఇద్దరిమధ్య రెండు అభిప్రాయాలులేవూఅంటే దాని అర్థం ఒకరు పనిమానివారని, తాము ఒక అంశంపై వాదించుకొన్నాము దకు ఒక్కటైపోతామని అన్నారు.

షిల్లాంగ్‌సమీపంలో నిమానాశ్రయ నిర్మాణం విషయమై ప్రస్తావించి, రక్షణ వ్యూహాంద్యాన్ని విమానాశ్రయం అవసరమైతే అది బ్రహ్మపుత్ర ఆవలివైపున వుండగలదన్నారు. సరిగా ఎక్కడ నిర్మించాలి అనే విషయాన్ని ప్రవీణులైన అధికారులు నిర్ణయించగలదన్నారు.

ఇంతకు ముందు పద్దులశాఖ ఉపమంత్రి శ్రీ జైనుఖ్‌లాల్ పాథీ చర్చలో చొరవ తీసుకొని, ప్రభుత్వానికి అవసరమైన పద్దులు ఖరీదుచేసే విధానాన్ని వివరించారు. రక్షణాధికారులు తీర్చడానికి పారిశ్రామికోత్పత్తిని ఎలా వృద్ధిచేసిందీ తెలియజేశారు.

పద్దులవట్టీ తయారుచెయ్యడంతో పని పూర్తికాదని, ముడిపదార్థాలు, రవాణా సదుపాయాలు, విదేశీకూటకద్రవ్యం సమకూర్చేందుకు ఆర్థిక శాఖ కృషిచేస్తున్నదన్నారు.

చర్చ సమయంలో చాలామంది సభ్యులు పద్దులశాఖ విధులు అస్పష్టమని విమర్శించారు. వీరు శ్రీ కృష్ణమాచారి వ్యక్తిగత ప్రతిభను కీర్తించారు.

ముద్రాసు నగరానికి కృష్ణాజలాల సప్లయ్

శ్రీ సంజీవరెడ్డి ప్రకటనకు మైసూరు ముఖ్యమంత్రి విచారం

బెంగుళూరు, ఏప్రిల్ 16: కృష్ణానదినుండి మద్రాసు నగరానికి త్రవ్వే కాల్వ ఇరిగేషన్‌కు కూడా ఉపయోగించుకోబడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించడం నాకు చాలావిచారాన్ని కల్పించింది. ఆంధ్రప్రదేశ్ వైఖరి అదేయిలే, మద్రాసుకు కృష్ణానదినుండి 15 టి. ఎం. సి. అడుగుల మంచినీటి సప్లయ్‌ని అనుమతించే విషయాన్ని మైసూరు ప్రభుత్వం పునఃపరిశీలించవలసి వుంటుంది. అని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ప్రకటించారు.

కేంద్రం ఆమోదించిన ఎగువ కృష్ణా, మలప్రభ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యమిచ్చి మైసూరు ప్రభుత్వం వీటిని అమలు జరుపుతున్నదని ఆయన చెప్పారు. కాళీనది జలవిద్యుత్ ప్రాజెక్టు స్థలపరిశీలనాది ప్రాథమిక పనులు శీఘ్రగతిని జరుగుతున్నవని, 10 లక్షల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే యీ ప్రాజెక్టుకు విదేశసహాయము లభించనిచో దీనిని, యీ ప్రాజెక్టును మూర్తిగా మైసూరు ప్రభుత్వము మాత్రమే అమలు జరుపుతుందని, మహారాష్ట్రలోకలిసి సమిష్టిగా అమలు జరుపుతుందని కొన్ని దినపత్రికలు ప్రకటించినవార్తలు నిజము కావని శ్రీ నిజలింగప్ప స్పష్టపరచారు.

మైసూరురాష్ట్రంలో కన్నడభాషను అధికారభాషగా ప్రవేశపెట్టకోరే బిల్లు వచ్చే శాసనసమందరి సమావేశంలో ప్రతిపాదించబడుతుంది. ఇప్పుడు తాలూకాస్థాయిలో మాత్రమే కన్నడము అధికారభాషగా వుంది.

హిందీభాషోన్మాదుల వైఖరి: నిజలింగప్ప నిరసన

పార్లమెంటులో హిందీని జాతీయభాషగా ప్రతిపాదించటాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హర్షించారు. కాని హిందీతర ప్రాంతాలవారిపై హిందీని బలవంతగా రుద్దుతున్న ఉన్మత్తతను ఆయన ఖండించారు. దక్షిణభారత హిందీప్రచారసభద్వారాను, రాష్ట్రప్రభుత్వంద్వారాను మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో హిందీని ప్రచారముచేస్తున్నప్పుడు హిందీని జాతీయభాషగా చేయాలనే అందరినీ ఉత్తరాదిన కొందరు తీవ్రవైఖరి చేపట్టడం తమకేమీ నచ్చడంలేదని, అలా చేయడమనవిచేకమని ఆయన అన్నారు.

యిచ్చట కావలెను

S/O నారాయణన్, టీ. ఎస్టేట్, పిన్నేరి ఆర్. ఎస్. పదునుపు 14. తేదీ 10-1-63 నుండి [illegible] అందుచే [illegible] నారాయణన్, టీ ఎస్టేట్ రైల్వే పిన్నేరి. దక్షిణ రైల్వే.

విద్యా విషయము

[illegible] Hind Homoeopathic College Sonepat (Punjab)

కావలెను

[illegible] Gaudsun Mills, 367, Industrial Area A, Ludhiana-3.

కావలెను

పార్టు టైమ్ పనివారు

తమ మామూలు పనులకు యెట్టి భంగములు రానీయకుండా, తమ తీరిక వేళలలో ప్రతిదినము పహాల్‌పూరు ఔషధాలయము వారి ప్రకటన పత్రములను పంచిపెట్టి, నెలకు రు 25/-ల జీతము పొందవచ్చును. దరఖాస్తులను అభ్యర్థులు యే భాషలోనైనా వ్రాయవచ్చును. అభ్యర్థి పేరు, అడ్రసు మాత్రం విడివిడిగా పెద్ద అక్షరములుగా ఇంగ్లీషులో వ్రాయవలెను. దరఖాస్తులను 30-4-63 తేదీలోగా యీ క్రింది అడ్రసుకు చేరేట్లు పంపవలెను.

PAHARPUR OUSHADHALAYA
CALCUTTA-28

రోజూ కనీసము ఒక రూపాయి అయినా ఆదా చేయండి జాతీయ సేవలో తోడ్పడండి



నేడు డబ్బు ఆదాచేస్తే భావిలో ఉపయోగపడుతుంది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని 1000కి పైగా గల ఆఫీసుల ద్వారా భారత దేశపు మహానగరములలో, పట్టణములలో, గ్రామములలో ఉన్న లక్షలాది ప్రజలకు సేవాసహాయములు జరుపుటకు సిద్ధముగా ఉంది. మీ డెపాజిట్ మొత్తములు పెద్దవైనా లేక చిన్నవైనా సరే మీ దగ్గరలోనున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసు, దాని డెపాజిట్ సౌకర్యములు పొంద మీకు ఆహ్వానము చేయుచున్నవి భారత దేశపు ప్రముఖ బ్యాంకు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

TEL SISTA'S-SB-71 A.



టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా మద్రాసు

సైకిలు భాగాలు వొకరకం తయారీకంటె యింకోరకం ఎక్కువకాలం ఎందుకు మన్నుతాయి?

సైకిలు భాగాలు నిరంతరం రాపిడివలన అరిగిపోతాయి. అవి యెంత ఖచ్చితముగా చేయబడితే అంత సున్నితంగా పనిచేయును అంత యెక్కువకాలముండును. బ్రాంటన్ సైకిలు భాగాలు యెక్కువకాలం మన్నుటకు కారణం అవి విశిష్టమైన ప్రమాణము, దార్ఢ్యము కల్గియుండునటుల వొక ఖచ్చితమైన పద్ధతిని తయారగుటయే – ఏబదియేండ్లకు పైగా సైకిలు భాగాల నమూనాలోను తయారులోను గడించిన అనుభవమే నేటి యీ సువిశిష్ట ప్రమాణములకు పునాది. అవొక ప్రత్యేకమైన పద్ధతిని వేడిచేయబడి దృఢము చేయబడినవి. అరిగిపోకుండుటకై వానికి కాపర్-నికెల్-క్రోమియమ్ పూత పూయబడినది.

బ్రాంటన్ సైకిలు భాగాలు యిప్పుడు బ్రాంటన్ పిట్టింగ్స్ లిమిటెడ్ బర్మింగ్‌హామ్ వారి పర్యవేక్షణతో ఇండియాలో టి. ఐ. సైకిల్స్ వారి ఫ్యాక్టరీలో తయారగుచున్నవి.

మీ సైకిలు మీ అస్తి – అది యింకా యెక్కువ సంవత్సరాలు మీ సేవ చేయాలంటే బ్రాంటన్ సైకిలు భాగాల నుపయోగించండి.

బ్రాంటన్
సైకిల్ భాగాలు

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ చైత్ర బ॥ నవమి గురువారం

1963 సం॥ ఏప్రిల్ 18 గురువారం; బ॥ నవమి సా. 7-42; శ్రవణం రా 9-12; వర్జ్యం రా. 1-4 ల 2 37 క.

బ॥ దశమి ఏప్రిల్ 19 శుక్రవారం; శు॥ దశమి సా. 6-14; ధనిష్ఠ రా 8 24; వర్జ్యం రా. 3-9 ల 4-38 క.

ఆంధ్రపత్రిక

ఒరులేయు మొనరించిన నరవరి యప్రియము తన మనంబునకగు దవోరులకు నవి సేయకువికి వరాయుఁము సరమధర్మసర్వస్వమిదియు కెల్లన్. (మహాభారతము)

కేంద్రం పన్నులలో రాయితీలు

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ 1963-64 బడ్జెట్‌లో విధించదలచిన కొత్తపన్నులలో కొన్ని రాయితీలు కల్పిస్తున్నామని వెబుతూ మొన్న లోక్‌సభలో చేసిన ప్రకటన, కేవలం కన్నీటి తుడుపువంటిదే. కొత్తపన్నుల ద్వారా మొదట అంచనా వేసిన 275 కోట్ల రాబడిలో, 16 కోట్ల లక్షలు ఏమంత పెద్దమొత్తం కాదు; రాయితీ కల్పించిన పన్నులసంఖ్యకూడా చాలా పరిమితం.

పరోక్ష సుంకాల విషయంలో, ఒక్క కిరసనాయిల్ పై తప్ప, కాఫీ, టీ, సిగరెట్, బీడీ, పొగాకు, సబ్బులు, అలంకార ద్రవ్యాలు, ఎలెక్ట్రిక్ బల్బులు వగైరాలపై పెంచిన సుంకాన్ని ఏమాత్రం తగ్గించలేదు. ఇవన్నీ నిత్యజీవితావసర వస్తువులే కనుక వీటిధరలు పెరిగి జనసామాన్యం జీవనం కష్టంగా తయారయ్యే మాట నిజం. కిరసనాయిల్ పై సుంకం తగినంత తగ్గించడం గుడ్డిలో మెల్ల. ఇందువల్ల, జనం ముఖ్యంగా వంట చెరకు ప్రియమై, వంటకు కిరసనాయిలు వినియోగిస్తున్న పట్టణప్రాంతాలవారు ఎక్కువగా సంతోషిస్తారనడంలో సందేహంలేదు.

ఇక ప్రత్యక్షసుంకాల విషయంలో ఆర్థికమంత్రి తగ్గించినది ప్రధానంగా రెండురకాల పన్నులకు సంబంధించిన మాత్రమే. వాటిల్లో ఒకటి రిజిస్టర్డ్ కంపెనీలపై ఆదాయపు పన్ను సర్చార్జీ 20% నుంచి 10%కు తగ్గించడం. ఈ తగ్గింపు అయినా, వృత్తి వ్యవహారాలకు సంబంధించిన సంస్థలకు మాత్రమే వర్తిస్తుంది. అంటే ఉత్పత్తికృషికి ప్రత్యక్షంగా సంబంధంలేనికంపెనీలన్నమాట వర్తమాన. ఆర్థికవ్యవస్థలో ఇలాంటి సంస్థలసంఖ్య స్వల్పమే గనుక, ఈరాయితీ అధిక సంఖ్యలోఉన్న తతిమ్మా కంపెనీలకు లాభించదని, అవి రాబడి పన్నుపై సర్చార్జీ 20% చెల్లించుకొని తీరవలసిందేనని స్పష్టమౌతుంది. ఇక రెండవది అధిక లాభాలపన్ను. ఈ పన్నుపై ఆర్థికమంత్రి రాయితీ ఇవ్వడానికి ఎంతో ప్రయత్నించినట్లు పైకి కన్పించవచ్చునేమోగాని, రాయితీ ఇచ్చిన తీరుగానీ, లేదా ఆ రాయితీవల్ల ప్రభుత్వం కోల్పోగల ముప్పు (5 కోట్ల మాత్రం) బట్టగాని, ఇది ఒక రాయితీ కానేకాదని విదితమౌతుంది. వాణిజ్యశ్రామికులు అడిగినదీ, ఆశించినదీ ఇలాంటి రాయితీ కాదు. తమ పరిశ్రమలకు తగినంత పెట్టుబడి ద్రవ్యం సమకూరకుండా, ఈ అధికలాభాలపన్ను అవరోధంగా తయారవుతుందనీ, కనుక దీనిని పూర్తిగా ఎత్తివేసి కంపెనీలపై వేసేపన్ను పెంచవచ్చని విన్నవించారు. ఒకవేళ ఇది సాధ్యంగానిపక్షంలో, ఏమైనా ఇలాంటి పన్ను విధించాలని పట్టుదలగా ఉన్నచో, కనీసం, పన్ను విధించదగిన అధికలాభం పరిమితిపెంచి 6% పైగాకుండా 9 లేక 10% పై మాత్రమే విధించాలని అర్థించారు. ఈ పన్నును ఉపసంహరించుకోకపోగా, పన్ను విధించతగ్గ అధికలాభాల పరిమితిలోగాని, లేదా పన్ను రేటులోగాని ఆర్థికమంత్రి ఏ విధమైనమార్పు చేయక పోవడంవల్ల, పారిశ్రామికుల అభ్యర్థనలు పట్టి అరణ్యరోదనంగానే మిగిలాయి. ఈపన్ను విషయంలో ఆర్థికమంత్రి సూచించిన స్వల్పమైన రాయితీ-అంటే మొత్తం ఆదాయంలో 10% మినహాయింపు పెద్దకంపెనీలకు, లేదా చిన్నద్రవ్యం మరీ తక్కువగా ఉండే చిన్న కంపెనీలకు కొంతలాభిస్తుంది. అంతేగాని, మధ్యరకం కంపెనీలకు ఒరిగేదేమీ లేదు. పెద్ద ఆస్తిపాస్తులు కొనే కంపెనీలుగాని, లేదా అప్పులతిర్మానం నిమిత్తం ప్రత్యేక నిధులు సేకరించేవిగాని, లేదా భవిష్యత్‌లో వినియోగానికి మూలనిధులు అధికంగా చేర్చిపెట్టేవిగాని, 6%కు పైన నిర్ణీత డివిడెండ్లు చెల్లించేవిగాని ఈ రాయితీ కంపెనీలలో ఆట్టే ఉండవు. విదేశాలనుండి ఋణాలుతీసుకొని, విదేశీ సాంకేతికుల సహాయంతో నిర్వహించే పెద్దసంస్థలను వ్రేళ్లమీద లెఖపెట్టవచ్చు. కాబట్టి, అధికలాభాల పన్నులో చూపిన రాయితీవల్ల సామాన్యంగా కంపెనీలకు కలిగే ప్రయోజనం ఆట్టే ఉండదని తేలుతోంది.

ఆర్థికమంత్రి ప్రకటించిన మరొక సదుపాయం, రు. 5 లలోపు భూమి శిస్తుకట్టే చిన్నరైతులను, 11%-వరకు ప్రావిడెంట్ ఫండు వగైరాల ద్వారా పొదుపుచేస్తూ, ఆదాయపుపన్ను విధించేహద్దుకు లోపలఉన్న స్వల్పఉద్యోగులు మొదలైనవారిని నిర్బంధపు పొదుపుపథకంనుండి మినహాయించడం. ఇదికూడా, ఏదో చేశారని మానసికంగా ఒకరకమైన అభిప్రాయంకలిగించడానికి ఉద్దేశించిన దేతప్ప, ఆచరణలో, ఈ పథకంవల్లకలిగే ఇబ్బందులు ఆట్టేతూలగవు. రు. 5 లలోపు శిస్తుకట్టే రైతులు మెట్టప్రాంతంలో, అదైనా ఒకటి, రెండు ఎకరాల భూములు దున్నుకునే నిరుపేద రైతులకుతప్ప, మధ్యతరగతి రైతాంగం పెరిగిన శిస్తులతోపాటు, శిస్తులో సగం పొదుపుకు ఇచ్చుకోవలసిందే. ఈ మినహాయింపు, ఉద్యోగుల విషయంలోలాగా, 1500 ఆదాయంలోపు రైతులకుగాని, లేదా ఇన్ని ఎకరాల భూమిలోపు వారికిగాని మినహాయింపు ఇవ్వడం సమంజసంగా ఉండేది. ఉద్యోగులు తదితర స్వల్పాదాయాలవారి విషయంలో ప్రావిడెంట్ ఫండు, ఇన్సూరెన్సు మొదలైనవాటి క్రింద 11%-చెల్లించేవారికి మాత్రమే కొంత వీలు. కాని ఇలా చెల్లిస్తున్న ఉద్యోగులు ఎందరుంటారన్న దే ప్రశ్న.

మొత్తంమీద, అర్థికమంత్రి ప్రకటించిన రాయితీలు తృప్తికరంగా లేవని చెప్పకతప్పదు. ఆర్థిక బిల్లులపై చర్చసందర్భంలో, సభ్యుల విమర్శలు సూచనల దృష్ట్యా, ఆర్థికమంత్రి ఇంకా కొంత ఉదారంగా వ్యవహరించగలరేమో చూడాలి. ఏమైనా పెద్దగా లాభించేది ఉండకపోవచ్చు. పన్నుల భారం అధికంగా ఉన్నప్పటికీ, ఈ అవాంతర పరిస్థితిలో, భరించక చేయగలిగిందీ లేదు.

భారత్‌కు సైనిక సహాయం:

కాశ్మీర్ పరిష్కారానికి పుటిన్: భుట్టో కొత్త బెదిరింపు

చైనా దురాక్రమణ చెయ్యదని వింత హామీ

కరాచీ, ఏప్రిల్ 16: భారత్‌కు తిరిగి ఆయుధసహాయం చెయ్యదలచితే కాశ్మీర్ వివాదం షరతుగా పెట్టవలసిందని పాశ్చాత్యరాజ్యాలకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో గత రాత్రి విజ్ఞప్తిచేశారు.

ఈ షరతు విధించనిపక్షంలో పాకిస్తాన్ అతి ముఖ్యమైన నిర్ణయం ఒకటి చెయ్యవలసివస్తుందని, దాని ప్రభావం పాశ్చాత్య రాజ్యాల సైనిక ఒడంబడికలపై పడగలదని శ్రీ భుట్టో బెదరించారు.

కరాచీ విశ్వవిద్యాలయానికి చెందిన అంతర్జాతీయ సంబంధాల సమితి తన గౌరవార్థం చేసినవిందులో శ్రీ భుట్టో ప్రసంగిస్తూ భారత్‌ను ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితి కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మిక్కిలి అనువైనదన్నారు. ఇంతటి గొప్పవుపకారం జరగకుండుకొండ మంత అనేకం మంకొటి వుండబోదన్నారు.

ఇంకా యిలా ప్రసంగించారు:

"చడిపోయిన పిల్లపాడిలా వ్యవహరించవద్దని భారత్‌కు ఎవరో ఒకరు చెప్పవలసిన సమయం ఆసన్నమైనది. కాశ్మీర్ వివాద పరిష్కారం భారత్‌కే మంచిదని, ప్రపంచ శాంతికి దోహదకలదనికూడా ఢిల్లీకి తెలియజెప్పాలి.

"భారత్‌కు ఇంతవరకు లభించింది పరిమిత ప్రాతిపదికపై అత్యవసర సైనికసహాయం.

"కాశ్మీర్‌వివాదం రోజురోజుకు తీవ్రరూపం దాలుతున్న ఈ తరుణంలో వివాదపరిష్కారం గురించి నట్టు బట్టకుండా భారత్‌కు దీర్ఘకాల ప్రాతిపదికపై భారీస్థాయిలో సైనికసహాయం చెయ్యవచ్చునా అనేదే భుట్టో తేల్చవలసిన అతిముఖ్య విషయం.

"కాశ్మీర్ నిష్పక్షపాతరకుండా భారత్‌కు సైనికసహాయం వృద్ధిపొందుతూవుంటే పాకిస్తాన్‌ను పరోక్షప్రదేశం ఎదుర్కొంటుంది. ఇక అప్పుడు పాకిస్తాన్ అతిముఖ్యమైన నిర్ణయాలు, తమ లక్ష్యాలకు సంబంధించినవి చెయ్యవలసివుంటుంది.

"ఇటువంటి గా పాకిస్తాన్ తన మిత్రులను మిత్రరాజ్యాలను సమకూర్చుకోతప్పని పరిస్థితి తెచ్చిపెట్టితే ఇతర రాజ్యాలకుకూడా పాశ్చాత్య రాజ్యాలలో విశ్వాసంపోతుంది.

"భారత్‌తో శాంతి స్థాపనకు పాకిస్తాన్ ఎల్లప్పుడూ కాంక్షిస్తున్నది. ఎటొచ్చీ భారత దేశమే పాకిస్తాన్‌ను ఒంటరిదేశంచేసి ఉక్కిరి బిక్కిరిచేయాలని ఉద్దేశిస్తున్నది.

చైనాతరఫున హామీ!

"పాకిస్తాన్ కాని, చైనా కాని దురాక్రమణ చెయ్యగలదని భారత్ భయపడ నవసరంలేదు. "చైనా లక్ష్యమల్లా తన ప్రజలకు మరికొంత సుఖసంతోషమివ్వడం. అది యుద్ధానికి దారితీయదని నా నమ్మకం.

భారత్‌పట్ల పాశ్చాత్యరాజ్యాల "అమితరుచు" చైనాతో సరిపాయ్దు వివాదాన్ని ఈ స్థితికి తెచ్చింది.

పాకిస్తాన్‌కంటే భారత్ మూడురెట్లు శక్తివంతమైనది. ఒకవేళ బలబలాలే చూపించుకోవలసి వస్తే భారత్‌కంటె పాకిస్తాన్ ప్రజలే మూడింతలు రెచ్చిపోతారు.

కరాచీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఖురేషీ శ్రీ భుట్టోకు స్వాగతం చెబుతూ పాకిస్తాన్ కొన్నిరాజ్యాలను మరీ నమ్ముకొని వున్నందుకు యిప్పుడు ఫలితం అనుభవిస్తున్నదన్నారు.

లాహోర్: చైనావిజ్ఞప్తి

[1 వ తేదీ తరువాయి]

వాదులు సృష్టించినదేనని చైనాప్రభుత్వం ప్రకటించింది.

లాహోర్‌లో అమెరికా వరునగా రాజకీయ హత్యలనుచేయించిందని సాయుధపంథిర్యులను జరిపించిందని పెక్కునుంది బందిపోటు దొంగలకు డబ్బిచ్చి వారిని తటస్థసేనలుగా వేసుకుని ఎత్తిచూపి సేనలపై దాడిచేయవలసిందిగా ఆదేశించిందని చైనా ఆరోపించింది. జెనీవా ఒప్పందాలను ఉల్లంఘించే ఈ చర్యల వల్ల లాహోర్ పరిస్థితి తీవ్రరూపం దాల్చిందని ప్రకటన పేర్కొన్నది.

అమెరికా లాహోర్‌లో సైనికస్థావరాలను నెలకొల్పుతున్నందుకు చైనా నిందిస్తోంది. తటస్థసేనలను పతనావస్థకు తెచ్చి లాహోర్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అమెరికా ఉద్దేశిస్తున్నదని చైనా ఆరోపించింది.

ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు యుద్ధవిరామం జరిగినతర్వాత తీవ్రవాదులైనవెస్ట్ లాహోర్ సేనలు స్వీయాంగ్ కొంగ్ రోడ్డులోఉన్న రెండు తటస్థసేనల స్థావరాలను కైవశంచేసుకున్నారని జార్జ్‌మైదానం లేని జనరల్ కాంగ్‌లే సైనిక కార్యాలయంపై దాడి జరపబడుతున్నట్లు భావింపబడుతున్నదని జార్జ్‌మైదానం (రాయిటర్స్) నుండి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి. సమీపకాండ్రప్రాంతాలలో తుపాకీ ప్రేలుళ్లు వినబడుతున్నాయని తెలుస్తున్నది.

150 సుంధితోకూడిన రెండు తటస్థసేనలు మూడు టాంకులతోపాటు బాంబోసీ గ్రామాన్ని వదిలిపెట్టవలసివచ్చింది. వారు జార్జ్‌మైదానికిచేరుకున్నారు. వారాగ్రామాన్ని వదిలిపెట్టిన వార్త అందగానే వారిని వెదకటానికి జనరల్ కాంగ్‌లే వాలుగు టాంకులను పంపించారు.

తటస్థసేనలపక్షాన ముగ్గురు మరణించారు, ఇద్దరు గాయపడ్డారు. ఇద్దరు కనబడటం లేదు.

కమ్యూనిస్టులకు అనుకూలురైన ఎఫెక్ లాహోసేనలు క్వీంగ్ కావాంగ్ ప్రాంతానికి వాయువ్యంగాఉన్న కీలకపట్టణం ఫాగ్‌సవన్‌ను శత్రువు ఆధీనంచేశారని ఏప్రిల్ 15 వతేదీ రాత్రి పెకింగ్‌రేడియో ఎఫెక్ లాహోర్ రేడియో వార్తను ఉదహరిస్తూ వెల్లడించింది.

విదేశాంగ కార్యదర్శితో గాల్‌బ్రెత్ మంతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ నేడు విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ను, దామన్ వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవయను కలుసుకున్నారు.

జెక్ రాయబారి శ్రీ దేశాయ్‌ని కలుసుకుని మాట్లాడారు.

ప్రభుత్వ విధానాలు తప్పు అని ఉపఎన్నికల్లో రుజువుపర్చాలి

బద్వేలులో రాజాజీ ఎన్నికల ప్రచారం: కాంగ్రెస్ పార్టీ పాలనపై నిశిత విమర్శ

కడప, ఏప్రిల్ 16: "దేశంలో సుపరిపాలన జరిగేటట్లు చేయడానికిగాను ప్రభుత్వాన్ని నిష్పక్షపాతమైన విమర్శిస్తూవుండడము, నా పనిగా పెట్టుకున్నాను" అనిస్వతంత్ర పార్టీనాయకులు శ్రీ సి. రాజగోపాలచారి నిన్న ఇక్కడ పురపాలకసంఘం హైస్కూలు ఆటస్థలంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

రాజాజీ ఇక్కడ ఆర్వేలు బంగళాకు రాగానే శ్రీయుతులు ఎన్. జి. రంగా, బెజవాడ రామచంద్రారెడ్డి, గౌతు లచ్చన్న వర్గీయులు స్వాగతం చెప్పారు. బద్వేలు నియోజకవర్గంలో ఉపఎన్నికలలో ప్రచారానికిగాను అక్కడకు వచ్చిన రాజాజీ అక్కడ సభ ముగిసినవెంటనే సిద్దవటం వెళ్లి అక్కడ బహిరంగసభలో ఉపన్యసించారు.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఎన్నికల ప్రచారం పూర్తి అయిన వెంటనే స్వతంత్రపార్టీ తరఫున ప్రచారానికి శ్రీ రాజాజీ వచ్చారు. వారు వెళ్లిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రయివేటుపోలింగ్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. మొత్తంమీద ఇరువర్గాల ఎన్నికలప్రచారం జోరుగా సాగుతూవుంది.

లోటోజన కడప, సిద్దవటం, బద్వేలు సభలలో రాజాజీ ఉపన్యసించి, రాత్రికి కడప తిరిగివచ్చారు. మరునాటి ఉదయాన ఒంటిమిట్టసభలో ప్రసంగించడానికి వెళ్లారు.

రాజాజీ తన ప్రసంగాలలో కాంగ్రెసుపార్టీ పరిపాలనను నిశితంగా విమర్శించారు. కాంగ్రెసుపార్టీ తప్పుడు విధానాలను అవలంబిస్తూ అవి తగదని ఎంత చెప్పినా వినక దేశాన్ని, జాతిని తీరని నష్టానికి లోనుచేస్తున్నదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలలో మార్పు రావిదే దేశానికి మోక్షం లేదన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం పన్నుల విధానాన్ని, ధరల పెరుగుదలను బంగారం కంట్రోలు విధానాలను ఉదహరించి, వాటివల్ల ప్రజలు అనుభవిస్తున్న చిక్కులను వివరించారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు మన్నిస్తున్నారో లేదో తెలుసుకోడానికి ఉపఎన్నికలనేవి సూచికగా ఉపయోగపడగలవని ప్రధాని నెహ్రూ వ్యక్తంచేసిన అభిప్రాయంతో తానుకూడా ఏకీభవిస్తున్నానంటూ ఓటరు కూడ ఈ సంగతి గమనించి ప్రభుత్వ విధానాలమీద తగు రీతిని తీర్పు ప్రకటించారు. కాంగ్రెసుపార్టీని వ్యతిరేకిస్తూ వచ్చిన కమ్యూనిస్టుపార్టీ ఇప్పుడిప్పుడు కాంగ్రెసుపార్టీతో చేతులు కలుపుతున్నదని, ఇప్పుడు ఆ రెండు పార్టీల విధానాలు ఒక్కటిగా వున్నాయని అన్నారు.

కమ్యూనిస్టు చైనా దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ దురాక్రమణచేసిన ప్రాంతాలకు విమోచనం కలిగించడానికి బదులు, తన ఆటస్థలైన దేశిక విధానం నమర్థనకు, విదేశాల సహాయంతో రాజీసాధన ప్రయత్నాలకు భారత ప్రభుత్వ ప్రయత్నించడం దేశప్రతిష్ఠను తగ్గించడంతో సమానమన్నారు. ఇలాంటి పరిస్థితులలో మరేదేశంలో అయినా తక్షణమే ప్రభుత్వం వైదొలగేదని, దురదృష్ట వశాత్తు భారతదేశంలో అలాజరగడం లేదని అన్నారు.

పార్టీ తప్పుడువిధానాలను చేపినా, దేశాన్ని కష్టనష్టాలలో ముంచినా, ఇంకా ఆ పార్టీపట్ల ప్రజలు గుడ్డిగా భక్తివిశ్వాసాలను కలిగివుండం సహేతుకం కాదన్నారు. ఈ విషయంలో ప్రజాభిప్రాయం మారాలని కోరారు.

గృహనిర్మాణ కార్యక్రమాలకు ఎక్కువ నిధులు కేటాయింపు

మొరార్జీ హామీ: రాష్ట్రాలుగూడా డబ్బు సమకూర్చుకోవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: పరిస్థితులు అనుకూలించే స్వేచ్ఛాతీయ ప్రణాళికలోని మిగతా వ్యవధికి గృహనిర్మాణ కార్యక్రమానికి ఎక్కువ నిధులను సమకూర్చే అవకాశాన్ని పరిశీలిస్తామని నేడిక్కడ కేంద్ర ఆర్థికమంత్రి, శ్రీ మొరార్జీ దేశాయ్ కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ మంత్రులకు హామీనిచ్చారు. రాష్ట్రాలు తమ గృహనిర్మాణ ప్రాజెక్టులకు తమంతట తాము నిధులను సమకూర్చే ప్రయత్నాలు చేయాలని కూడా వారు సూచించారు.

ఈ సమావేశాన్ని గృహనిర్మాణమంత్రి, శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా ఏర్పాటు చేశారు.

కేంద్ర గృహనిర్మాణబోర్డు ఏర్పాటు సమస్యనుగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ దేశాయ్ ఈ సమస్యను అనేక అంశాలపై పరిశీలించవలసి యున్నదని తెల్పారు. నిధుల సేకరణకు పెక్కు ప్రభుత్వ సంస్థలు తదితర సంస్థలు (నియుక్తిస్తూవుండగా ఈ బోర్డు, అగు మొత్తంలో నిధులను సేకరించగలదా, ఇతర శాఖలు నిర్వహిస్తున్న సమస్యనే ఈ బోర్డు తరిగి చేయవలసి వుంటుందా లే గృహనిర్మాణ కార్యక్రమాలలో అదనపు పాత్రను నిర్వహించగలదా అనే విషయాలను పరిశీలించాలని వారన్నారు.

అధికార వికేంద్రీకరణకు తాము సుముఖులమని బోర్డు ఏర్పాటులో ఈ అంశాన్నికూడా లెక్కలోకి తీసుకోవలసి యున్నదని వారు తెల్పారు.

చివరికి బోర్డును ఏర్పాటు చేయకపోతే దానికోసం కేటాయించిన నిధులను గృహనిర్మాణ పథకాలకు వినియోగించవచ్చునని వారు చెప్పారు.

ప్రజలకు అద్దెగా వస్త్రాలతోపాటు గృహసదుపాయాలను కల్పించటంకూడా ప్రాథమిక అవసరమేనని వారు నొక్కివక్కాణించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రాలు తమకున్న నిధులలో పెద్ద ఎత్తున కట్టటం సాధ్యంకాకపోతే ఒకమాదిరి ఇళ్ల నిర్మాణాన్ని సాగించాలని నీరు, పారిశుద్ధ్యలవంటి సౌకర్యాలను కల్పించాలని వారు సెలవిచ్చారు.

పరిపాలనలో రాజకీయం

ఎన్నికల్లో ప్రజల తీర్పు

ఇటీవలి లోక్‌సభ పరిణామాలపై గత కొద్ది రోజులుగా ఢిల్లీలో కాలవస్తున్న దొర్లుపర్వాల సంరంభాన్ని గమనించినట్టయితే ఈలకమైన అంతర్జాతీయ వ్యవహారాల నుండి దృష్టిమరుపు సమయం భారత్‌కు ఇచ్చారేదా? అని ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు.

దేశంయొక్క ఆత్మభద్రతకు ప్రత్యక్ష సంబంధం ఉన్న పెక్కుసమస్యలలో పరిస్థితి నానా గందరగోళంగా ఉన్న యీ సమయంలో భారతజాతీయకులు, సీనియర్ ఉద్యోగులు, యీవారం అంతా తమకాలాన్ని, ఆలోచనలు లోక్‌సభను గురించి వినియోగించటం చాలా ప్రతికూలమైన విషయం.

తన అంతరంగిక వ్యవహారాలనుంచి భారత శక్తియుక్తులను, ప్రత్యక్షసమస్యలకు అంతర్జాతీయ విషయాలు యీ లోక్‌సభ ఒక్కటేకాదు. ఇలాంటివి యింకా చాలా ఉన్నాయి. అవేవి ఒకచోట చైనీయులు తమ సేనలను తిరిగి సమీకరించుకుంటూ వరుసకు పదమాన్లకే సిద్ధంగా ఉండగా 40 మంది అధికారులు, ఒక కేబినెట్ వారుకత్వంలో పెద్ద భారత సైనికబలం, గాబా ప్రాంతంలో యింకా గస్తీతిరుగుతూనే ఉంది. కొంతవరకు అయిష్టంగానే అయినా, తెలివిగా భారతదేశం, కాంగోనుంచి తన సేనను యిప్పుడు ఉపసంహరించింది.

అంతర్జాతీయ అర్థాభోలంలో తన ప్రతిబింబాన్ని చేని పరిమాణంలో పెద్దగా కీమీంచుకున్నప్పుడు యీ లోక్‌సభ గాజు కాంగోలాంటి దేశాలకు భారతదేశం ఆ విధంగా వాగ్దానా లివ్వటం జరిగింది. అప్పట్లో దేశంలో వారు ఎదుర్కొనవలసిన పెద్ద ప్రమాదాలుగూడా వీరివి. భయపెట్టి సంఘటనలు, జీవితంపై మరికొంత వాస్తవిక దృక్పథాన్ని కలిగించాలని ఎవరైనప్పటికీ వ్రాయదు పూర్వకంగా ఆశిస్తాలు.

లోక్‌సభలో భారతదేశం, సైనికంగా పెద్ద హామీలేవీ యిచ్చివుండలేదు. అయితే అంతర్జాతీయ అజమాయిషీ సంఘ అధ్యక్షదేశంగా మాత్రం, లోక్‌సభ రాకుమారుల వ్యక్తిగత వివాదాలనే కాకుండా అగ్రరాజ్యాల పట్టిదులను గూడా తరచు వ్యవహరించవలసి వస్తున్నది. ఇటీవలనే యీ సంఘం, సదాధ్యక్షులకు సమర్పించిన ఒక నివేదిక, ఢిల్లీలో దొర్లు పర్వాల సమస్యపైనా సంభాషణలకు దారితీసింది. ఈ విషయంలో భారతప్రభుత్వం అనుసరిస్తున్న ఖండితమైన వైఖరి— అది ఎంత సమంజసంగాను శ్లాఘనీయంగాను ఉన్నప్పటికీ, దేశంయొక్క రక్షణ విధానానికి సంబంధించిన ఒక కొన్ని ప్రశ్నలు ఉదయించినవి. శ్రీ పిలూ మోదీ ప్రముఖులు అయిన యితరులు ప్రశ్నించారు. శ్రీ కృష్ణమేనన్ రక్షణశాఖాధికారిగా ఎలక్ట్రానిక్ సామగ్రి అయిన తరువాత శ్రీ చవన్ యిప్పుడు ప్రదర్శించిన యీ సన్నద్ధత, సభ్యులకు హాయిగొల్పింది.

శ్రీరంగపట్టి సోమవారంనాడు, రక్షణ మంత్రికి యివ్వబడిన స్వాగతసత్కారాలు ఆతిథ్యమొక్కుతో పేర్కొనుటట్లు కనిపిస్తుంది.

శ్రీ మేనన్ పదవిని అలంకరించిన వారెవరూగూడా ప్రజారంజకత్వాన్ని సంపాదించటానికి అంత శ్రమపడవలసిన అగత్యంలేదు. ఆయన సమర్థతమాపడంకుకు శ్రీ చవన్‌ను, ఆయనపట్ల సమ్మోదభావం చూపడంకు లోక్‌సభను ప్రస్తుతించటంలో ఆయన ప్రసంగంలోని చక్కన్ని యితర విషయాలను స్మరించటం జరుగవచ్చు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశ వర్తకాలను గురించి ఆయన సవివరంగాను ప్రసంగం పూర్తికాగానే ప్రస్తావించారు. ఇది గమనార్హమైన విషయం. ఈ ఉభయనాయకుల మధ్యలో తగాదా, విభేదాలేవైనా ఉండి ఉన్నప్పటికీ యిప్పుడవి సర్దుబాటైనట్లు తీసివేయబడ్డాయి. అంటే దేశంయొక్క రక్షణ వ్యవహారంలో శ్రీ వట్టాయిక్ కృషిమాత్రం శ్రీ చవన్ ప్రసంగంలో ఎక్కడా కనిపించలేదు. కేవలం పిలవటమన ఆయన యీ విషయాన్ని వదిలిపెట్టి ఉండవచ్చు.

ఇంకో సంగతికూడా యీ ప్రసంగం స్పష్టంచేసింది. కొత్తరక్షణమంత్రి, ఢిల్లీలో యిప్పుడిప్పుడే నిలదొక్కుకుంటూన్నారు. రక్షణప్రణాళికలో ఆయన కొత్తగా ఏ దిశనూ రాన్ని లేదనియేదేదు. కాని ఢిల్లీలో అంతకు ముందెన్నడూ వెలువరచనంత విశ్వాసంతో ఆయన మాట్లాడారు.

పరిపాలనాదక్షుడు మంచి గట్టివాడనీ, అనే పేరుప్రతిష్ఠలతో శ్రీ చవన్ ఢిల్లీ వచ్చారు. అయినా యిక్కడ ఆయనకు ఆ పేర్లు అలవటంలేదు. నిజానికి ఆయన ఎంతో ఆడుకుమగా సభలో ప్రసంగించారు. శ్రీ కృష్ణమేనన్ రక్షణశాఖాధికారిగా ఎలక్ట్రానిక్ సామగ్రి అయిన తరువాత శ్రీ చవన్ యిప్పుడు ప్రదర్శించిన యీ సన్నద్ధత, సభ్యులకు హాయిగొల్పింది.

శ్రీరంగపట్టి సోమవారంనాడు, రక్షణ మంత్రికి యివ్వబడిన స్వాగతసత్కారాలు ఆతిథ్యమొక్కుతో పేర్కొనుటట్లు కనిపిస్తుంది.

శ్రీ మేనన్ పదవిని అలంకరించిన వారెవరూగూడా ప్రజారంజకత్వాన్ని సంపాదించటానికి అంత శ్రమపడవలసిన అగత్యంలేదు. ఆయన సమర్థతమాపడంకుకు శ్రీ చవన్‌ను, ఆయనపట్ల సమ్మోదభావం చూపడంకు లోక్‌సభను ప్రస్తుతించటంలో ఆయన ప్రసంగంలోని చక్కన్ని యితర విషయాలను స్మరించటం జరుగవచ్చు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశ వర్తకాలను గురించి ఆయన సవివరంగాను ప్రసంగం పూర్తికాగానే ప్రస్తావించారు. ఇది గమనార్హమైన విషయం. ఈ ఉభయనాయకుల మధ్యలో తగాదా, విభేదాలేవైనా ఉండి ఉన్నప్పటికీ యిప్పుడవి సర్దుబాటైనట్లు తీసివేయబడ్డాయి. అంటే దేశంయొక్క రక్షణ వ్యవహారంలో శ్రీ వట్టాయిక్ కృషిమాత్రం శ్రీ చవన్ ప్రసంగంలో ఎక్కడా కనిపించలేదు. కేవలం పిలవటమన ఆయన యీ విషయాన్ని వదిలిపెట్టి ఉండవచ్చు.

ఇంకో సంగతికూడా యీ ప్రసంగం స్పష్టంచేసింది. కొత్తరక్షణమంత్రి, ఢిల్లీలో యిప్పుడిప్పుడే నిలదొక్కుకుంటూన్నారు. రక్షణప్రణాళికలో ఆయన కొత్తగా ఏ దిశనూ రాన్ని లేదనియేదేదు. కాని ఢిల్లీలో అంతకు ముందెన్నడూ వెలువరచనంత విశ్వాసంతో ఆయన మాట్లాడారు.

పరిపాలనాదక్షుడు మంచి గట్టివాడనీ, అనే పేరుప్రతిష్ఠలతో శ్రీ చవన్ ఢిల్లీ వచ్చారు. అయినా యిక్కడ ఆయనకు ఆ పేర్లు అలవటంలేదు. నిజానికి ఆయన ఎంతో ఆడుకుమగా సభలో ప్రసంగించారు. శ్రీ కృష్ణమేనన్ రక్షణశాఖాధికారిగా ఎలక్ట్రానిక్ సామగ్రి అయిన తరువాత శ్రీ చవన్ యిప్పుడు ప్రదర్శించిన యీ సన్నద్ధత, సభ్యులకు హాయిగొల్పింది.

శ్రీరంగపట్టి సోమవారంనాడు, రక్షణ మంత్రికి యివ్వబడిన స్వాగతసత్కారాలు ఆతిథ్యమొక్కుతో పేర్కొనుటట్లు కనిపిస్తుంది.

శ్రీ మేనన్ పదవిని అలంకరించిన వారెవరూగూడా ప్రజారంజకత్వాన్ని సంపాదించటానికి అంత శ్రమపడవలసిన అగత్యంలేదు. ఆయన సమర్థతమాపడంకుకు శ్రీ చవన్‌ను, ఆయనపట్ల సమ్మోదభావం చూపడంకు లోక్‌సభను ప్రస్తుతించటంలో ఆయన ప్రసంగంలోని చక్కన్ని యితర విషయాలను స్మరించటం జరుగవచ్చు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశ వర్తకాలను గురించి ఆయన సవివరంగాను ప్రసంగం పూర్తికాగానే ప్రస్తావించారు. ఇది గమనార్హమైన విషయం. ఈ ఉభయనాయకుల మధ్యలో తగాదా, విభేదాలేవైనా ఉండి ఉన్నప్పటికీ యిప్పుడవి సర్దుబాటైనట్లు తీసివేయబడ్డాయి. అంటే దేశంయొక్క రక్షణ వ్యవహారంలో శ్రీ వట్టాయిక్ కృషిమాత్రం శ్రీ చవన్ ప్రసంగంలో ఎక్కడా కనిపించలేదు. కేవలం పిలవటమన ఆయన

దక్షిణ భారత హిందీ ప్రచారసభ :

విశారద ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 15 : గత ఫిబ్రవరి మాసంలో జరిపిన విశారద పూర్వార్థ, ఉత్తరార్థ పరీక్షలలో క్రింది పట్టభద్రులు అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు :

పూర్వార్థ

3 4 10 నుండి 12 15 నుండి 18 20 23 26 27 30 34 నుండి 37 39 40 42 44 నుండి 47 49 నుండి 54 57 నుండి 59 62 నుండి 64 66 నుండి 70 72 నుండి 75 78 80 81 84 86 92 95 97 98 100 నుండి 02 04 నుండి 06 08 10 12 14 15 17 22 26 29 నుండి 31 33 41 43 44 49 56 నుండి 60 65 నుండి 67 69 నుండి 73 76 78 79 81 82 84 96 99 206 08 13 23 నుండి 28 32 నుండి 34 36 నుండి 47 49 50 53 నుండి 58 60 61 68 69 71 75 నుండి 78 82 83 85 నుండి 88 91 93 95 99 300 05 07 09 నుండి 20 22 నుండి 28 30 నుండి 32 38 39 41 42 44 46 47 49 51 53 56 57 60 62 64 నుండి 66 72 నుండి 77 80 82 నుండి 84 86 నుండి 88 90 91 95 97 నుండి 99 401 02 05 నుండి 08 12 నుండి 15 17 23 27 29 32 38 39 45 48 50 51 62 నుండి 70 73 నుండి 78 80 నుండి 83 85 86 90 నుండి 94 96 నుండి 99 501 03 08 నుండి 11 14 16 నుండి 23 25 నుండి 28 30 నుండి 33 35 39 నుండి 45 47 నుండి 56 58 59 61 63 67 70 నుండి 72 74 78 84 85 87 నుండి 89 92 96 98 99 603 06 09 నుండి 11 13 17 నుండి 19 21 22 25 26 29 30 33 34 36 38 40 42 45 48 55 58 60 62 64 నుండి 69 75 76 78 79 82 83 85 87 92 93 95 నుండి 99 700 02 05 నుండి 07 11 14 15 17 నుండి 20 23 నుండి 25 28 31 33 నుండి 39 42 నుండి 45 49 50 54 55 60 61 63 65 70 74 నుండి 81 83 85 86 89 నుండి 91 95 నుండి 98 803 04 06 నుండి 09 11 నుండి 13 18 నుండి 28 30 35 నుండి 44 46 నుండి 49 51 57 నుండి 60 64 65 68 69 73 77 నుండి 79 82 84 నుండి 90 94 95 97 902 03 07 09 12 13 17 22 27 29 31 33 నుండి 35 37 38 43 నుండి 46 49 నుండి 51 54 55 59 61 62 66 71 73 75 80 నుండి 84 88 నుండి 93 95 99 1000 నుండి 03 05 08 10 13 15 17 20 23 25 27 నుండి 30 33 35 36 38 నుండి 40 43 45 నుండి 53 55 57 59 నుండి 63 65 నుండి 73 75 నుండి 81 84 85 87 నుండి 97 1102 05 నుండి 10 13 నుండి 18 21 23 25 27 31 నుండి 33 35 37 39 నుండి 41 43 45 47 నుండి 50 52 54 నుండి 56 58 59 61 65 నుండి 67 71 నుండి 74 76 నుండి 81 84 86 నుండి 89 93 94 98 99 1200 03 నుండి 05 07 నుండి 09 14 16 నుండి 20 23 24 26 28 నుండి 31 33 34 36 37 39 43 నుండి 49 51 52 54 56 నుండి 58 63 నుండి 68 76 నుండి 82 84 85 88 89 91 92 94 నుండి 98 1300 02 నుండి 04 07 08 10 నుండి 14 16 నుండి 18 20 నుండి 22 24 నుండి 30 34 నుండి 44 46 నుండి 49 51 52 54 నుండి 56 58 నుండి 63 65 66 69 నుండి 72 74 76 నుండి 78 80 82 నుండి 87 90 నుండి 92 94 96 నుండి 98 1400 01 04 06 09 11 నుండి 20 22 24 నుండి 29 33 నుండి 39 41 నుండి 56 58 నుండి 63 65 69 నుండి 71 73 నుండి 80 82 83 89 నుండి 94 96 నుండి 98 1500 నుండి 10 12 నుండి 14 16 18 21 నుండి 23 25 26 28 నుండి 30 33 35 40 నుండి 43 45 47 నుండి 57 63 66 నుండి 75 77 నుండి 83 85 నుండి 87 90 నుండి 94 96 నుండి 99 1600 03 05 నుండి 12 15 17 నుండి 19 21 నుండి 25 27 నుండి 32 35 38 నుండి 40 42 నుండి 44 47 48 50 నుండి 52 54 56 నుండి 58 60 63 64 66 నుండి 75 79 నుండి 81 84 88 90 92 నుండి 97 99 1704 నుండి 17 19 నుండి 39 41 నుండి 56 60 66 68 నుండి 70 72 75 80 నుండి 83 85 నుండి 95 97 నుండి 99 1800 01 05 06 08 నుండి 11 13 నుండి 15 17 22 23 26 28 34 నుండి 36 38 41 నుండి 45 47 నుండి 49 51 52 54 55 57 59 61 62 64 నుండి 67 69 71 నుండి 92 95 97 నుండి 99 1901 02 06 నుండి 11 13 14 16 నుండి 19 21 నుండి 24 26 నుండి 35 37 38 41 నుండి 58 60 61 63 65 67 నుండి 79 82 నుండి 88 90 91 94 నుండి 98 2000 01 నుండి 13 15 17 నుండి 31 33 నుండి 35 37 38 40 నుండి 47 49 నుండి 54 56 నుండి 59 61 నుండి 65 67 71 73 79 నుండి 81 85 87 నుండి 89 91 నుండి 95 98 2100 02 11 నుండి 13 15 16 20 నుండి 22 26 28 29 31 33 నుండి 35 37 39 నుండి 41 47 52 54 56 57 61 నుండి 63 66 నుండి 72 75 78 85 88 89 92 నుండి 98 2200 నుండి 07 09 నుండి 13 15 16 18 నుండి 21 23 నుండి 28 31 నుండి 33 36 నుండి 38 43 నుండి 46 48 49 51 52 55 57 నుండి 59 65 67 71 73 74 76 77 79 నుండి 88 90 నుండి 93 97 99 2300 నుండి 04 07 08 12 14 17 18 20 21 24 25 27 30 నుండి 37 39 నుండి 50 52 53 55 56 58 59 63 65 నుండి 68 71 73 75 76 78 నుండి 86 89 90 92 94 95 97 నుండి 99 2400 01 05 నుండి 07 10 11 14 15 17 19 20 22 23 25 26 31 నుండి 33 37 నుండి 42 45 నుండి 51 53 58 61 65 68 నుండి 72 76 78 80 82 నుండి 85 89 నుండి 92 95 97 నుండి 99 2500 నుండి 12 15 17 నుండి 24 27 31 నుండి 33 36 38 నుండి 43 46 47 49 50 53 57 నుండి 59 61 నుండి 64 66 67 71 72 74 76 77 80 85 నుండి 87 90 నుండి 95 98 99 2600 నుండి 02 04 నుండి 07 09 10 12 15 18 19 26 32 39 43 44 47 49 నుండి 51 53 54 58 నుండి 60 62 నుండి 66 69 72 75 నుండి 80 82 84 నుండి 86 89 90 93 95 2701 నుండి 06 08 15 18 21 22 24 27 28 31 32 34 నుండి 37 39 43 నుండి 46 48 నుండి 51 53 54 56 59 నుండి 64 67 నుండి 75 78 నుండి 80 82 84 నుండి 87 89 నుండి 95 98 2800 నుండి 03 07 09 నుండి 18 21 23 25 నుండి 27 31 34 నుండి 38 40 42 44 46 50 52 53 55 58 63 65 66 68 నుండి 72 75 నుండి 77 80 81 83 88 నుండి 91 93 నుండి 97 99 2900 02 04 06 నుండి 12 14 16 నుండి 18 22 నుండి 24 27 31 34 నుండి 36 38 నుండి 41 44 నుండి 47 మరియు 49.

ఉత్తరార్థ

5 6 9 10 13 నుండి 19 21 24 29 30 33 నుండి 35 37 41 47 51 52 55 57 58 60 నుండి 64 71 73 76 నుండి 78 80 83 86 నుండి 88 92 93 94 96 97 99 100 01 03 05 నుండి 15 17 నుండి 28 30 31 33 నుండి 35 37 నుండి 51 53 55 నుండి 57 59 61 నుండి 64 66 69 నుండి 71 73 నుండి 75 77 78 80 84 85 89 92 నుండి 99 200 నుండి 05 07 నుండి 12 16 నుండి 18 19 20 22 నుండి 24 26 27 29 నుండి 31 35 42 44 45 49 నుండి 52 54 55 59 60 63 64 68 నుండి 70 73 నుండి 75 79 82 నుండి 89 97 నుండి 99 300 నుండి 02 04 05 07 నుండి 11 13 నుండి 15 18 20 నుండి 23 27 29 30 34 37 నుండి 42 47 48 50 నుండి 53 60 62 64 నుండి 66 68 69 73 75 77 నుండి 79 81 నుండి 83 87 90 నుండి 95 98 99 403 06 08 నుండి 12 15 16 20 21 26 32 34 నుండి 36 38 40 నుండి 53 57 నుండి 68 74 77 నుండి 79 86 నుండి 88 91 నుండి 93 97 99 501 నుండి 04 07 09 10 12 13 19 25 27 నుండి 30 32 33 35 39 41 నుండి 45 47 నుండి 51 55 59 60 62 66 67 69 73 74 76 77 82 84 87 88 91 93 94 98 99 602 04 06 08 11 12 17 18 20 22 నుండి 28 30 నుండి 35 37 39 41 నుండి 49 51 56 62 63 67 70 నుండి 73 77 నుండి 79 81 83 నుండి 85 90 91 93 నుండి 96 98 99 700 నుండి 04 08 10 12 14 22 25 28 29 33 37 38 41 42 45 47 నుండి 49 51 52 55 నుండి 58 61 63 65 నుండి 74 76 నుండి 80 83 84 86 90 నుండి 93 95 నుండి 97 801 02 05 నుండి 07 11 నుండి 15 17 18 20 నుండి 23 25 26 29 21 నుండి 33 36 41 నుండి 44 47 నుండి 49 53 56 58 60 62 64 66 నుండి 71 73 74 76 నుండి 91 93 94 96 900 05 07 09 10 13 15 నుండి 17 21 నుండి 33 37 38 40 41 43 నుండి 45 47 50 54 56 57 59 నుండి 61 66 67 70 నుండి 74 76 నుండి 79 81 నుండి 90 92 నుండి 96 98 99 1000 01 03 06 నుండి 09 11 నుండి 18 20 నుండి 25 27 నుండి 33 36 నుండి 41 43 44 46 నుండి 48 50 51 53 55 59 60 62 63 65 నుండి 67 71 నుండి 76 78 నుండి 80 82 87 88 90 91 95 96 98 99 1100 05 నుండి 07 10 నుండి 15 17 నుండి 19 22 24 నుండి 38 40 42 నుండి 44 47 48 51 52 56 57 60 62 64 నుండి 67 69 నుండి 75 77 78 81 నుండి 83 85 87 89 90 92 94 నుండి 99 1202 నుండి 04 06 నుండి 08 11 12 14 నుండి 23 25 నుండి 34 37 నుండి 40 42 నుండి 44 46 48 51 నుండి 55 57 నుండి 63 65 నుండి 67 69 నుండి 71 73 75 నుండి 81 84 86 నుండి 89 91 నుండి 93 95 97 99 1300 నుండి 03 05 నుండి 12 14 నుండి 17 20 నుండి 25 27 నుండి 32 34 35 41 42 46 నుండి 51 53 నుండి 55 59 నుండి 80 88 93 నుండి 97 99 1400 02 06 08 నుండి 11 13 15 నుండి 19 23 24 27 నుండి 32 34 35 38 40 44 46 49 నుండి 53 55 నుండి 57 61 65 నుండి 69 71 నుండి 76 78 79 82 87 నుండి 91 94 96 98 1500 03 05 నుండి 17 19 22 23 25 నుండి 30 33 34 36 నుండి 46 48 నుండి 55 57 నుండి 59 62 63 65 67 నుండి 71 74 76 నుండి 79 81 82 84 85 88 89 91 92 94 96 97 1601 06 07 10 11 13 14 16 నుండి 18 20 నుండి 28 30 నుండి 32 35 నుండి 37 39 40 42 44 45 47 నుండి 51 54 నుండి 61 64 65 67 70 నుండి 84 86 87 89 నుండి 95 97 నుండి 99 1701 02 06 09 10 13 నుండి 17 21 25 26 28 నుండి 35 38 41 42 44 45 47 నుండి 49 51 నుండి 67 69 70 72 నుండి 76 79 82 83 85 నుండి 87 92 98 99 1800 నుండి 10 12 నుండి 14 16 నుండి 19 21 23 నుండి 29 31 32 34 నుండి 36 38 41 43 నుండి 46 50 53 నుండి 59 63 నుండి 67 69 74 నుండి 79 83 నుండి 85 88 89 92 95 96 1900 నుండి 02 04 08 09 11 నుండి 13 20 24 నుండి 27 30 31 34 35 37 40 43 45 47 నుండి 50 52 నుండి 54 57 నుండి 66 68 నుండి 70 75 నుండి 83 85 నుండి 90 93 నుండి 95 98 99 2000 02 04 నుండి 08 10 నుండి 15 18 20 23 28 నుండి 30 32 35 36 38 42 54 64 నుండి 67 73 నుండి 77 83 85 నుండి 87 89 91 93 96 97 2100 నుండి 05 07 10 12 15 నుండి 18 24 26 నుండి 28 30 31 34 35 37 నుండి 46 51 57 59 నుండి 61 63 65 67 69 71 73 74 76 80 నుండి 82 84 90 92 నుండి 96 98 99 2200 నుండి 02 06 07 13 14 22 24 28 29 32 34 35 మరియు 38 నుండి 41.

వాతపరీక్షలో ఉత్తీర్ణులు : 132 746 1141 1274 1313.

నాళిక పరీక్షలో ఉత్తీర్ణులయిన పరీక్షార్థులు : 50 354 556 1345 1840.

2056 నంబరు అభ్యర్థి పరీక్షఫలితం అపేక్షయబడినది.

కనిగిరిలో దౌర్జన్యం

ఒకని మరణం; మరొక ఆమెకు ప్రమాదస్థితి

నెల్లూరు, ఏప్రిల్ 16: నెల్లూరుజిల్లా కనిగిరిలో ఒక ఇంట్లో గదిలో పడుకొనివున్న మెకానిక్‌సాబ్‌జాన్ ఎవరో తలమీద మోదినందున చనిపోయాడు. అయిన వ్యక్తనవున్న నీళ్ళనికూడా కొట్టారు. ఆమెప్రమాదస్థితిలో వున్నది. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. (స్వ. వి.)

ఫైనాన్సు బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఫైనాన్సుబిల్లును గూర్చి నేడు చర్చించింది.

సమావేశానికి శ్రీనెహ్రూ అధ్యక్షత వహించారు. శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీజలీరాం బగత్, శ్రీమతి తారకేశ్వరీ సిన్హాలు గూడ ఈ సమావేశానికి హాజరైనారు.

బిల్లుకు శ్రీ వి. వి. గిరి ప్రతిపాదించిన సవరణలపై కార్యవర్గం చర్చించింది.

ఆ సవరణలకు అనుకూలంగా వున్నవారిని, అర్థికమంత్రిని కలవమని పార్టీ నాయకులు సిందిగా కార్యవర్గం కోరింది.

ఇంగ్లీషు సహభాషగా ఉంటే హిందీకూడ పరిపుష్టమౌతుంది

హిందీవాదులకు ప్రధానమంత్రి హితవు: అధికారభాషాబిల్లు సవరింతకమని సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: ఇంగ్లీషు భాష సహభాషగా అంగీకరింపబడినప్పుడు, హిందీకి బలం చేకూరుతుంది. హిందీ అభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది దేశంలో ఇతర భాషల అభివృద్ధి గూడా ఇంగ్లీషు ఎంతో దోహదరాదిగా వుపయోగిస్తుంది. కొత్తభాషల, సాంకేతికపదజాలం ఈ మొదలైన అభివృద్ధి అంతా ఇంగ్లీషు వల్లనే జరగూడుతుంది. హిందీ గూడా అందువల్ల పుష్కలం అవుతుంది" ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న పార్లమెంటు కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అధికారభాషా బిల్లును సమర్థిస్తూ, హిందీవాదులకు హితబోధచేశారు.

దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ఉపమంత్రి శ్రీమతి మదుగదం చంద్రశేఖరన్‌లు వ్రత్యేక అధ్యక్షసమీప పార్టీ కార్యవర్గ సమావేశానికి హాజరైనారు. శ్రీ శాస్త్రి ప్రభుత్వతరఫున పార్లమెంటులో సమాధానమిచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ ఈ సందర్భంలో హెచ్చరించారు.

"ఆటువంటి పరిస్థితి ఏర్పడటంకన్నా సమాదరభావాన్నిమైత్రి వ్యవహారం ఇంకోటి లేదు. ఇదువల్ల హిందీపట్ల ఇతరప్రాంతాలలో ప్రతికూలత ఏర్పడటమేకాకుండా, హిందీ అభివృద్ధికి గూడా ప్రతిబంధకాలు ఏర్పడగలవు" అన్నారు.

దేశాన్ని ఛిన్నాభిన్నం చేయదల్చారా హిందీ ఎప్పుడూ అభివృద్ధి లోకిరాదు అన్నారు.

ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతున్న సమయంలో ఏర్పడే కష్టనష్టాలను గురించి గూడ ప్రధానమంత్రి ఈ సందర్భంలో వివరించారు. ఈ బిల్లును తీసుకురాని సమయంలో దక్షిణ రాష్ట్రాలవారికి ప్రభుత్వంలో ఉద్యోగవకాశాలు లేకుండ పోయే ప్రతిబంధకం ఏర్పడుతుంది. అంతేగాక ప్రభుత్వంలో పెద్దపెద్ద ఉద్యోగాలలో వున్నవారు, వెంటనే హిందీలోకి మారమంటే మారడం కష్టం: వారిలో వయస్సుచేత వృద్ధులైనవారు వున్నారు. వారిని ఇప్పుడు హిందీ నేర్చుకోమనడం ఆదరణ సాధ్యమయ్యేపనికాదు. వారికి హిందీ అరకాదనికాదు. వారికి హిందీ హాట్రాడ్డ్ అవుతుంది. అర్థం చేసుకుంటారుగా. కాని వ్రాయలేరు. రోజు వారిపనిలో దానిని ఉపయోగించలేరు అన్నారు.

ఇటువంటి ఇబ్బందులను అట్లా వుంచినా, బిల్లు దాని అంతట అది సరిపోతుకం; దానిని తేవడం ఉచితం.

పెట్టుకునే ఆ సంఘం నివేదికాంశాలపై నిర్ణయాలు జరగాలని కోరారు.

శ్రీ రఘునాథసింగ్, ఇంకా ఇతరులు, అధికారభాషాబిల్లును కాంగ్రెసు సభ్యులు ఏకకంఠంగా బలపరచవలసివున్న ఆవశ్యకతను గురించి విజ్ఞప్తులు చేశారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో భాషా సమస్య విషయంలో ఐకమత్యము; ఏకీభావము అవసరమని, అందువల్ల బిల్లును ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకు పరిశీలించవలసిందని కోరారు.

"ఉత్తరాది రాష్ట్రాలవారు బలవంతంగా ఈ భాషను తమ నెత్తిని రుద్దుతున్నారన్న అభిప్రాయం దక్షిణ రాష్ట్రాలలోని కల్గకుండా చూడవలసి వుంది. ఇది ఇప్పుడు చాలా ముఖ్యం" అన్నారు.

భారతదేశం ఎన్నో భాషల కలదేశమని, అందులోను ఏడాషకు అభాష విశిష్టమైనదని, అందువల్ల భాషావిషయంలో అంతిమవిధి ఉద్యమాన్ని ప్రారంభించడంవల్ల ఉద్రేకాలు, అభిప్రాయభేదాలు పెరిగి, దేశం హిందీకిబదిలంగాను, హిందీభాషేతర శిబిరంగాను విడిపోకుండా చూచుకోవలసివున్నదని గూడ శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో హెచ్చరించారు.

"అటువంటి పరిస్థితి ఏర్పడటంకన్నా సమాదరభావాన్నిమైత్రి వ్యవహారం ఇంకోటి లేదు. ఇదువల్ల హిందీపట్ల ఇతరప్రాంతాలలో ప్రతికూలత ఏర్పడటమేకాకుండా, హిందీ అభివృద్ధికి గూడ ప్రతిబంధకాలు ఏర్పడగలవు" అన్నారు.

దేశాన్ని ఛిన్నాభిన్నం చేయదల్చారా హిందీ ఎప్పుడూ అభివృద్ధి లోకిరాదు అన్నారు.

ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతున్న సమయంలో ఏర్పడే కష్టనష్టాలను గురించి గూడ ప్రధానమంత్రి ఈ సందర్భంలో వివరించారు. ఈ బిల్లును తీసుకురాని సమయంలో దక్షిణ రాష్ట్రాలవారికి ప్రభుత్వంలో ఉద్యోగవకాశాలు లేకుండ పోయే ప్రతిబంధకం ఏర్పడుతుంది. అంతేగాక ప్రభుత్వంలో పెద్దపెద్ద ఉద్యోగాలలో వున్నవారు, వెంటనే హిందీలోకి మారమంటే మారడం కష్టం: వారిలో వయస్సుచేత వృద్ధులైనవారు వున్నారు. వారిని ఇప్పుడు హిందీ నేర్చుకోమనడం ఆదరణ సాధ్యమయ్యేపనికాదు. వారికి హిందీ అరకాదనికాదు. వారికి హిందీ హాట్రాడ్డ్ అవుతుంది. అర్థం చేసుకుంటారుగా. కాని వ్రాయలేరు. రోజు వారిపనిలో దానిని ఉపయోగించలేరు అన్నారు.

ఇటువంటి ఇబ్బందులను అట్లా వుంచినా, బిల్లు దాని అంతట అది సరిపోతుకం; దానిని తేవడం ఉచితం.

వెనుకబడిన రాష్ట్రాల పట్ల చిన్నచూపు

పారిశ్రామిక పెట్టుబడి సంస్థపై అంచెనాల సంఘం విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: పారిశ్రామికంగా వెనుకబడివున్న రాష్ట్రాలలో పరిశ్రమలు ప్రారంభించదలిచే వారికి ప్రత్యేక ప్రోత్సాహం ఇవ్వాలనీ, లేదా పారిశ్రామిక పెట్టుబడిసంస్థ సహాయం ఇవ్వటానికి పెట్టిన షరతులను సడలించాలనీ అంచెనాల సంఘం సూచించింది.

పారిశ్రామిక పెట్టుబడిసంస్థ కార్యకలాపంపై ఈ సంఘం తయారుచేసిన నివేదిక నేడు లోక్‌సభకు సమర్పించబడింది. ఈ నివేదికలోని కొన్ని ప్రధానాంశాలు: గడచిన 14 సంవత్సరాలలో సంస్థ మొత్తం 130 కోట్ల రూపాయలు ఋణం మంజూరు చేసింది. ఇందులో 68.14 కోట్లుమాత్రమే వాస్తవంగా ఇవ్వబడినాయి.

మంజూరు అయిన మొత్తంలో 40.84 శాతం ఇవ్వబడినదాంట్లో 48.34 శాతము పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన బొంబాయి, బెంగాలు, మద్రాసు రాష్ట్రాలకే దక్కాయి.

వెనుకబడివున్న అస్సాముకు 87 లక్షలు, మధ్యప్రదేశ్‌కు 20 లక్షలు, రాజస్థాన్‌కు 122 లక్షలు మాత్రమే ఇవ్వబడినాయి. సాధారణంగా ఈ మాదిరి రాష్ట్రాలను ఇట్లాగే చిన్నచూపు చూడటం జరుగుతుంది.

దేశంలో అభివృద్ధి అస్సమానంగా వుండేటట్లు చూడాలి కాబట్టి, వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని ఈ సంస్థకు ఆదిలోనే 'అజ్ఞ' సింపబడింది. కాని ఆ 'అజ్ఞ' పాటించబడలేదని ఈ అంకెలు ఋజువుచేస్తున్నాయి.

తాను ఇచ్చిన అజ్ఞ ఆచరణలో పెట్టబడేటట్లు ప్రభుత్వం శ్రద్ధ వహించకపోవటం విచారకరం.

సంస్థ ఇచ్చిన సహాయం తీరుతెన్నులు పరిశీలిస్తే చాలా ఋణాలు పెద్దపెద్ద కంపెనీలకే ఇచ్చినట్లు కనబడుతుంది. ఈ సందర్భంలో కంపెనీచట్టం అనుసరించి ఆశీశి తయారు చేసిన 3-వ నివేదికలోని ఒక అంశాన్ని గమనించవలసి వుంది. విస్తారమైన పిలుగల కంపెనీలు తమ గ్రూపుకుచెందిన కంపెనీలు వాటాలలోనే పెద్దపెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామిక పెట్టుబడిసంస్థ జాతీయ పారిశ్రామిక అభివృద్ధిసంస్థ, స్టేట్ బ్యాంకు మొదలైన సంస్థలనుంచి ఋణాలు తీసుకొంటున్నాయని ఆ నివేదికతో వుంది. మామూలుగా మార్కెట్‌లో ఋణాలు సంపాదించగలిగినవాటికికూడా ఈ సంస్థ ఋణాలు యిచ్చినట్లు కనిపిస్తున్నది. ఇకపోతటన్నా ఈ విషయాన్ని దృష్టిలోపెట్టుకొని దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించవలెను.

రాష్ట్ర ఆర్థికసంస్థలను ఈ సంస్థకు ఏజెన్సీలుగా పనిచేసేటట్లయితే దీనిని గురించి ప్రజలకు బాగాతెలిసి, దీనిప్రయోజనం పెరుగుతుంది. ఋణార్థులకు సైకం తగ్గుతుంది.

పెట్టుబడిసంస్థ అధ్యక్షులు శ్రీ శాంతిలాల్ అన్నారు.

పశ్చిమ జర్మనీకి సుబ్రహ్మణ్యం యాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి, సుబ్రహ్మణ్యం ఏప్రిల్ 17వ తేదీ రాత్రి ఢిల్లీ నుండి పశ్చిమజర్మనీకి పోతారు. బాన్‌లో వారు ఏప్రిల్ 25వ తేదీన పశ్చిమజర్మనీ ప్రభుత్వంతో చుణపరాయణ వప్పందం పై సంతకాలు చేస్తారు. ఈ వప్పందంక్రింద పశ్చిమజర్మనీ భారత్‌కు 40 కోట్ల మార్కులు అప్పునిస్తుంది.

రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమానికి అవసరమైన విదేశీద్రవ్యాన్ని ఋణం ఉపయోగపడుతుంది. వప్పందంక్రింద భారత్ పశ్చిమజర్మనీనుండి సాంకేతికనిపుణులనుండి కూడా పరికరాలను తెప్పించుకుంటుంది.

సర్దార్ పటేల్ జీవిత చరిత్ర

వచ్చేమార్చిలో విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15, సర్దార్ పటేల్ జీవితచరిత్ర వచ్చే మార్చినాటికి ప్రకటితం కాగలదని సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ శాస్త్రి లోక్‌సభలో ప్రకటించారు.

హిందీలోను ఇతర ప్రాంతీయభాషలలోను ఆ చరిత్రను ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ పని జాతీయ బుక్కుట్రస్టు వారికి అప్పగిస్తున్నారు. అయితే అది ఎప్పుడు ప్రచురితం అయ్యేది తాము చెప్పలేమని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆసియా దేశాల మధ్య సఖ్యతా సహకారాలు

భారతనాయకులతో తాయ్ విదేశాంగ మంత్రి సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : ఆసియాదేశాల మధ్య సద్భావ సహకారాలను పెంపొందింపజేయటం గురించే తాము భారతనాయకులతో సంభాషించినట్లు తాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి థనట్ ఖోమన్ అన్నారు.

తామిక్కడికి వచ్చింది ఈదేశాన్ని ఆగ్నేయాసియా సూత్రాలమీదికి చేర్చేందుకుకాదన్నారు.

చైనా భారతదేశాల తగాదా పరిష్కారానికి మీరు చేయగలిగిన సలిపాదన ఏమైనావున్నదా అని అడగ్గా శ్రీ ఖోమన్ ఇట్లా అన్నారు మాది చిన్నదేశం. మాశక్తిసామర్థ్యాలు మాకు తెలుసు. అనవసరంగా కంగడిపనుకోవటం మాకు ఇష్టంలేదు. ఇతరయవక్షాలూ కోరితేనే ఎవరైనా మధ్యవరితనం నెరపవచ్చు. మేమేమైనా చేయగలమని అందరూ అనుకొంటే మా ప్రయత్నం అపజయంలోనిదవుతుంది. కాని ఇది మాకంటే అధికులైనవారికే సాధ్యమని క్లిష్టపరిస్థితులు సమస్యలు.

ఖోమన్ ఒకసభలో ఉపన్యసిస్తూ, చైనా మనదేశంపై జరిపిన దురాక్రమణను మాటగా ప్రస్తావించకుండానే ఇట్లా అన్నారు. ప్రస్తుత పోరాటంలో మీతోనం, మాదేశం, ఇంకా చాలాదేశాలూ వున్నవని మా భావం. ఒకవేళ స్వాతంత్ర్యం అంతరిస్తే మా స్వాతంత్ర్యానికికూడా భంగం కలుగుతుందనేది దాచరానిసత్యం. అందుచేత స్వాతంత్ర్యాన్ని నిలుపుకొని పెంపొందించుకొని స్వాతంత్ర్యజాతిగా మనటానికి కలిసిమెలిసి కృషిచేయటమే మా లక్ష్యం.

ఖోమన్ నేడు ప్రధానిని ప్రభాకరను కలుసుకొని సుమారు ఒక అరగంటసేపు సంభాషించారు. తర్వాత లయన్ శ్రీ ప్రభాకర్‌తో కలసి భోజనంచేశారు.

రాజధాని వార్తలు

శ్రీశైలం-గుంటూరు బస్సులు

విజయవాడకు పొగింపు: దేవస్థానమువారి విజ్ఞప్తి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 16: గుంటూరునుంచి శ్రీశైలం వరకు నడుస్తున్న శ్రీశైలం దేవస్థానము బస్సును విజయవాడ వరకు వెళ్లడానికి అనుమతించగోరుతూ శ్రీశైలం దేవస్థానము కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య ఇవాళ ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి ఒక దరఖాస్తు ఇచ్చారు. ఈ విజ్ఞప్తిని ప్రభుత్వము సానుభూతితో పరిశీలించ గలదని మంత్రి చెప్పారు.

గుంటూరునుంచి శ్రీశైలం 136 మైళ్లు. విజయవాడనుండి గుంటూరుకు 21 మైళ్లు. ఇప్పుడు ఉదయం 9 గంటలకు గుంటూరునుంచి బయలుదేరి సాయంత్రము 4 గంటలకు శ్రీశైలం చేరుతోంది. ఇక విజయవాడనుంచి నడవడానికి అనుమతిరావడములోపే ఉదయం 7½కు విజయవాడలో బయలుదేరి గుంటూరు 8½కు చేరుతుంది. అక్కడ ఒక అరగంటపుండి 9 గంటలకు బయలుదేరి యథాప్రకారము సా 4 లకు శ్రీశైలము చేరుతుంది.

ఆదిశంకరుడు-నందికేశ్వరుడు

హైదరాబాద్, ఏప్రిల్ 16 : అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుని ఆదిశంకరుని తోను, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని నందికేశ్వరుల తోను పోల్చి ఆదిశంకరుడు బయలుదేరాలంటే, నందికేశ్వరుల్లు కూడా బయలుదేరుతారు. అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య చమత్కరించారు.

ఇటీవల బద్వేలు నియోజకవర్గములో అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యతో పాటు ఒకరోజు నిర్వహించిన సందర్భములో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మయ్య పై విధముగా అన్నారు.

శ్రీ సంజీవయ్య అను అధ్యక్షుడు ఇద్దరు ఆలు, నాలుగు సుతులు సభలకు హాజరైన వేలాది ప్రజలను ఉత్తేజితులు గావించారు. వర్తమాన స్థితిగతులను వివరిస్తూ "దారిదోపిడీలు లేని ఊళ్ళున్నా, మా-ఎల్లాలు లేని దమ్మిడీకి పనికిరావన్నా" మొదలైన పాటలు లెయన పాడినప్పుడు సభలు హర్షధ్వానాలు చేశారు. అట్లాగే రాయలసీమ వారి "ఏదేశమైనా, నిండు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అన్న గీతాన్ని ఆయన ఆలాపించినప్పుడు ప్రజలు ఉత్తేజితులైనారు.

ముఖ్యంగా ఈనెల 12వ తేదీన కాంగ్రెసు అధ్యక్షులు దాదాపు ఒక్కరోజులోనే 12 సభలలో ప్రసంగించారు. కాంగ్రెసులో నిర్లక్ష్యంపడిన బ్రాహ్మణులకు, రెడ్డులకు, రాపిరాల, బద్వేల్‌లో సేగక దారిపొడవునా అనేక గ్రామాలలో ఆయన కొరును ఆపి కనీసము రెండు నిమిషాలైనా ప్రసంగించి వెళ్ళవలసిందని ప్రజలుకోరారు. ఈ ప్రజాభిమానమునకు, ఆప్యాయతకు ముగ్ధులైన శ్రీ సంజీవయ్య తన కార్యక్రమాన్ని తల్లక్రిందులు చేసుకొని అయినా ఆప్యాయతల్లు ప్రసంగించక తప్పలేదు. దానివలననే ఆయన పగలు 3 గంటలకు, రాత్రి 12 గంటలకు భోజనము చేయవలసివచ్చింది.

ఒక్క బద్వేలు నియోజకవర్గమే కాదు ఆంధ్రప్రదేశ్‌లో ఎచటికెళ్లినా సంజీవయ్యను కష్టజీవుడు ఆశజ్యోతిగా పరిగణించుతున్నారనేది ఆయన ప్రస్తుత పర్యటన నిరూపించుచున్నది.

సినిమా టిక్కెట్ల దొంగ వ్యాపారం

24 మంది అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 15 లాండ్ ఆర్డర్ డిప్యూటీ కమిషనర్ శ్రీ పాన్నయ్య నాయకత్వాన ప్రత్యేక పోలీసు బృందము నిన్న రాత్రి వివిధ ప్రాంతాలలో అకస్మాత్ దాడులు జరిపి బ్లాక్‌మార్కెట్‌లో సినిమా టిక్కెట్లు అమ్మిన నేరానికి 24 మందిని అరెస్టు చేశారు. రు 55 లు స్వాధీనము చేసుకున్నారు.

కాంపౌండర్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15: 1963 మార్చిలో నిర్వహించిన ఆంధ్రా మెడికల్ కౌన్సిల్‌లో జరిగిన కాంపౌండ

ఈ 20 న "విద్యా రక్షణ దినం"

అ. భా. ఉపాధ్యాయ సమాఖ్య నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: "దేశంలో విద్యకు ఇతోధికమైన ప్రాముఖ్యం ఇవ్వటం అవసరమ"న్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఈ 20 వ తేదీన "విద్యా రక్షణదినం" పాటించాలని అఖిల భారత ఉపాధ్యాయసమాఖ్య కార్యవర్గం తీర్మానించింది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్లలో విద్యకు కేటాయించిన మొత్తం 10% తగ్గిందనీ, దీనివల్ల విద్యాసదుపాయాల విస్తరణ, అభివృద్ధి బాగా దెబ్బతింటాయనీ సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

జనాభాలో 75% నిరక్షరాస్యులే అయినా భారతదేశం తన జాతీయ ఆదాయంలో 1.7% మాత్రమే విద్యా సదుపాయాల కోసం ఖర్చు చేస్తోందనీ, మామూలు పరిస్థితులలో కూడ ఈ సమస్యను యుద్ధకాలంలోవలె ఎదుర్కొ[illegible] వచ్చి ఉంటుందనీ [illegible]

శాస్త్రపరిశోధనకు ఫోర్డుసంస్థ సహాయం

భారత్‌కు 17 లక్షల 42 వేల డాలర్లు మంజూరు

న్యూయార్కు, ఏప్రిల్ 16: అభివృద్ధి చెందుతున్న రాజ్యాలకు సహాయంగా ఇటీవల అమెరికాసంస్థ మంజూరుచేసిన [illegible] లో భారత పరిశోధనా కార్యక్రమాలకు 1,7,42,000 డాలర్ల సాయం లభిస్తుందని నేడు ప్రకటింపబడింది. మొత్తం సహాయం 52,96,200 డాలర్లు. పాకిస్తాన్‌కు అందే సహాయం 13,22,000

భారత కార్యక్రమా[illegible] సాయం 13,22,000

భారత కార్యక్రమా[illegible] సాయం [illegible] వరాలు: ఆ[illegible] సదుపాయసంస్థ— [illegible] లకన్ వ్యవసాయ పరి[illegible] కరాలు, ఇంజినీరు కుగాను రూ.డబ్బు తెచ్చిస్తారు. న్యూఢిల్లీ అమెరికన్ అంతర్జాతీయ పాఠశాల—50,000 డాలర్లు. పాఠశాలకు అవసరమైన సామాను కొనటానికి వినియోగిస్తారు. భారత ప్రవేశ వ్యవహారాలసంఘం—75,000 డాలర్లు. దక్షిణాసియా, ఆగ్నేయాసి[illegible] లపట్ల చైనా సిద్ధాంతం గురించి ఐరోపాసమిష్టి వివరణకి సంబంధించిన ఆర్థిక, రాజకీయాది అంశాలనుగురించి తదితర అంతర్జాతీయ సమస్యలనుగురించి దీర్ఘకాల పరిశోధన జరపటానికి ఈ సొమ్ము వెచ్చిస్తారు.

మసాచ్యుసెట్స్ సాంకేతిక సంస్థ:—62,000 డాలర్లు. భారత ఉన్నత స్థాయి నిర్వాహకులకు వేసవి శిక్షణా సదస్సులను నిర్వహించేనిమిత్తం దీనిని వెచ్చిస్తారు.

ఆర్థిక, సాంఘికాభివృద్ధి ప్రణాళికారచన:—ఆర్థిక, సాంఘికాభివృద్ధిని గురించి విస్తృత పరిశోధనా కార్యక్రమాన్ని నిర్వహించటానికి భారత ప్రణాళికా సంఘం నాలుగు ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు ఈ క్రింది విధంగా సొమ్మును కేటాయించింది.

హార్వా గోఖలే రాజకీయ, ఆర్థికసంస:—2,25,000 డాలర్లు, ఆర్థికాభివృద్ధి సంస్థ:—2,25,000 డాలర్లు, ఆ[illegible]తీయ ఆర్థిక పరిశోధనా ప్రయోగ జాతీయసంఘం:—2,12,000 డాలర్లు, బొంబాయి విశ్వవిద్యాలయం — 2,19,000 డాలర్లు.

సృజనాత్మక జీవశాస్త్ర పరిశోధన, శిక్షణ:—అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ — 4,80,000 బొంబాయి టోపీవాలా వైద్య కళాశాల—1,25,000 డాలర్లు.

రీవా మహారాజు తెల్ల పులులు

కొనడానికి కేంద్రప్రభుత్వం సంసిద్ధత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: రీవామహారాజు అడవులలో విడిచిపెట్టాలనుకుంటున్న తెల్ల పులు లన్నిటిని, కొనడానికి భారతప్రభుత్వం సంసిద్ధత తెల్పిందని వ్యవసాయశాఖ సహాయ మంత్రి డా. రామ్‌సుభాగ్‌సింగ్ ఈవేళ లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ ప్రకటనచేశారు.

నిపుణులతో సంప్రదించినమీదట పులులకు ధర నిర్ణయించటం జరుగుతుందనీ, ఈసారి కాటిని ఛిర్ల ఆంతుసదుపాయాలలో ఉంచి పోషించడ నికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదనికూడా చెప్పారు.

ప్రభుత్వం ఈ సూచన చేసినప్పటికీ ఆ పులులను అడవులలో విడవడానికే మహారాజు నిర్ణయించుకున్నట్లయితే, బాధ్యతగా వాటి ఆయనే తీసుకుని, సంజాయషీ చెప్పకోవలసి ఉంటుందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిద్వారా తెలియజేయటం జరిగిందని డా. రామ్‌సుభాగ్ సింగ్ వివరించారు.

ఆ పులులు అపురూపమైనవి కాబట్టి ప్రభుత్వం వాటిని కొనాలనుకుంటోందన్నారు.

నాగార్జునసాగర్‌వద్ద నిర్మించిన ఏర్‌కండిషన్ అతిథిగృహము "విజయవిహార్"కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ ఎస్. సంజీవరెడ్డి ఈనెల 10-వ తేదీన ప్రారంభోత్సవంచేశారు.

నాగార్జునసాగర్‌వద్ద నిర్మించిన అతిథిగృహం 'విజయవిహార్'కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి దృశ్యం.

చైనా పశుబలానికి ఐక్యప్రతిఘటన

పెంటపాడు సన్మానసభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

పెంటపాడు, ఏప్రిల్ 14: భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ఘనమైన సన్మానసభలో మాట్లాడుతూ నేటి అత్యంత విషమ పరిస్థితిలో అంతా సమైక్యతగా ఉండి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని భారత ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

చైనాను ఒక కంట కనిపెడుతూ, మనలోనే ఉండి మనను నాశనంచేయాలని చూసే పంచమాంగదళాన్ని రెండవకంట చూస్తుండాలని రక్షణ ఉపకరణాల ఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రజలను హెచ్చరించారు.

ఈ సన్మానసభకు 'ఆంధ్రపత్రిక' శ్రీ మంతిన వెంకట్రావు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు సంజీవయ్య, రఘురామయ్యలను చక్కగా అలంకరించిన బండిలో ఆసీనులను చేశారు. ఊరేగింపులో 80 బండ్లు, వేలాది ప్రజలు అత్యుత్సాహంతో పాల్గొన్నారు. ప్రథమ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఉమేష్ చంద్ర బెనర్జీ, వ్యవస్థాపకుడు శ్రీ హ్యూమ్ మొదలు శ్రీ నీలం సంజీవరెడ్డివరకు 52 మంది కాంగ్రెస్ అధ్యక్షుల తైలవర్ణ చిత్రాలను బండికొక టివంతున అలంకరించి ఊరేగించారు. తాడేపల్లిగూడెంనుంచి పెంటపాడువరకు 5 మైళ్ళ దూరంలో రెండుమైళ్ళ పొడవునుగల ఊరేగింపు జయజయ ధ్వనులతో సాగింది. ఈ సన్మానం తిలకించడానికి పరిసర గ్రామాలనుంచే కాక కృష్ణాజిల్లా నుంచి కూడ అనేకమంది వచ్చారు. ఊరేగింపు మార్గంలో పశ్చిమగోదావరి జిల్లాలో సత్యాగ్రహోద్యమంలో పాల్గొని అసువులు బాసిన స్వాతంత్ర్య యోధుల పేరిట ద్వారములను అలంకరించి, వారికి సంబంధించిన సన్మాన సంఘంవారు శ్రద్ధాంజలి అర్పించారు. వేలాది ప్రజలు తీర్థ ప్రజగావచ్చి ఊరేగింపును తిలకించారు.

సభాప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో ఇంపుగా అలంకరించారు, సువిశాలమైన సభావేదికను నిర్మించారు.

సంజీవయ్య సన్మానసంఘం అధ్యక్షుడు శ్రీ చింతలపాటి సీతారామ వర్మప్రసాదమూర్తి రాజు శ్రీ సంజీవయ్యకు స్వాగతవచనం సమర్పించి, చందన తాంబూలాలతోను, నూతన వస్త్రాలతోను సత్కరించారు. స్వాగతవచనం పై గాంధీజీ చిత్రపటాన్ని, కాంగ్రెసునిర్మాణ కార్యక్రమ సూత్రాలను బొమ్మలలోను హృదయంగమంగా చిత్రించారు.

ప్రసిద్ధకవి శ్రీ జాషువా ఉత్సవ సందర్భంగా రచించిన పద్యాలతో ఆకర్షణగా పల్కారు. శ్రీ జాషువా ఖద్దరు శాలువలో కాంగ్రెస్ అధ్యక్షుడు సన్మానించారు. శ్రీ పండితి సత్యనారాయణరాజ కూడ ఆశీర్వచనం తెలిపారు.

సన్మానసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, శ్రీ అల్లూరి బసవరాజు ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీయుతులు మంతెన వెంకట్రావు, అల్లూరి, కొత్త రఘురామయ్య పెమ్మరాజు వెంకట్రావుగార్లకు సన్మానసంఘం తరఫున సభా సన్మండలిసభ్యుడు శ్రీ తుమ్మల పల్లి వీరభద్రరావు స్వాగతవచనాలు సమర్పించారు. తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెనగలదానిరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు రాజాజీ, కాళీ కృష్ణాచార్య, కామరాజనాడార్, మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, వి. వి. గిరి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పంపిన సందేశాలను సన్మానసంఘ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వాపీరాజు చదివారు.

శ్రీ అల్లూరి మాట్లాడుతూ "దేశానికి యిది చాలా గడ్డురోజులు. గతంలో వినని రోజులు. దేశం ఎంతో ప్రమాదపరిస్థితిలో వుంది. ఇలాంటిసమయంలో దేశ స్వాతంత్ర్యాన్ని విశేషత్యాగాలతో అర్జించి, దానిని కాపాడడానికి దేశాన్ని సన్నద్ధమవటం చేయడానికి నిరంతరంగా కృషిచేస్తున్న జాతీయ కాంగ్రెస్‌సంస్థకు మన నాయకుడయిన శ్రీ సంజీవయ్య అధ్యక్షుడుగా ఉండడం మనఅదృష్టం" అని శ్రీ సంజీవయ్యకు పశ్చిమగోదావరిజిల్లా వాసిగా స్వాగతం చెప్పారు.

శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ చైనాను ఎదుర్కొనడంలో ప్రభుత్వం అవసరమైనంతగా కృషిచేస్తోందనీ, రష్యాయిలో ఎవరికీ ఎలాంటి ఆందోళనకూ అస్కారంలేదనీ స్పష్టంచేశారు. అయితే చైనాతోపాటు, మన నాగరికతను, సంస్కృతిని చెడగొట్టడానికి మనలోనే ఉండి కృషిచేస్తున్న దుష్టశక్తులను నాశనంచేయాలని ప్రజలను ఆయన కోరారు.

"చైనానుంచి ప్రమాదంలేదన్న ధోరణిలో అశ్రద్ధగా ఎవరూ లేరు. ప్రజల అర్థికాభివృద్ధిని నెట్టివేసి, ప్రజలను సైనికులుగా తయారుచేసి, పరిసరం వారిని కబళించడానికి చైనా సిద్ధంగా ఉంది. నమ్మినవారిని మింగడం వారి సిద్ధాంతం. మన నాయకత్వం కేంద్ర శాంతి పద్ధతిలో సైనికులుగా కాక, ప్రజలకు వయోక్తమైన ప్రణాళికద్వారా దేశాభివృద్ధికి పాటుపడుతున్నాం. దీనిని సహించలేక చైనా దాడిచేసింది. వారు తరలిపోవడానికి కొన్ని కారణాలున్నాయి. చైనావారు మనపైకి లడఖ్‌లోగాని, నేఫాలోగాని ఏదో కొంత భూమికోసం రలేదు. ఏపం వాస్తవంతా కబళించాలన్న దురుద్దేశంతో వచ్చిన రాక్షసులు. ఈ పోరాటం 1, 2 ఏళ్ళలో తీరుతుందని చెప్పవేం. 10 ఏళ్లు పట్టవచ్చు, ఇంకా ఎక్కువకాలం పట్టవచ్చు. వారిని పూర్తిగా ఎదుర్కొనడానికి మనంకూడా కొంత కృషిచేస్తేకాని సన్నద్ధులంకాలేం. ఈ కృషి నేడు జరుగుతోంది. విదేశాలనుంచి ఆయుధాలు తెచ్చుకుంటున్నాం, మనరక్షణ కర్మాగారాలలో అపార్శిశలు ఆయుధాలను ఉత్పత్తిచేస్తున్నాం అయితే ప్రజల సమైక్యత ముఖ్యం మీ అండదండలే మన జవానులకు రక్ష. దేశంలోని ద్రోహులను అరికట్టడానికి మీరు సిద్ధంగా వుండండి" అని హెచ్చరించారు.

శ్రీ సంజీవయ్య సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ "మీ ఆదరంచేత, అభిమానంచేత నా హృదయం ఆనందోత్సాహంతో పొంగి పొరలుతోంది" అన్నారు.

ఆవాంత పరిస్థితిని పేర్కొని. "ప్రజాస్వామ్య, సామ్యవాద సమసమాజ నిర్మాణాని. మనం కృషి చేస్తున్నాం. చైనా కమ్యూనిస్టులకు మన యీ కృషి కన్నెర్రయింది. మనను నాశనం చేయాలనీ భావించారు. మనం విశాల భావంతో చైనాకు నమితి సభ్యత్వంకోసం చేసిన కృషి వారు మరచారు. అంతర్జాతీయ దాన్యాలతో మనదేశ కడుపునింపి, విశ్వాసం సమీచలేకపోయించిన, దారి డొంకలు లేని ఊళ్ళలో సైతం ఎంతో అభివృద్ధి చేస్తోంది మన ప్రభుత్వం. దీనిని ముక్కలుముక్కలుచేసి, తమ నియంతృత్వ విధానమే గొప్పదని నిరూపించాలని చైనా ఉవ్విళ్లూరింది. మనతోమాత్రమే చైనా ఢీకొడ్డలేదు. అయితే 45 కోట్ల జనాభాగల మనమే చైనాను ఎదుర్కొనలేకపోతే బర్మా సింహళంవంటి చిన్నచిన్నదేశాలు ఏమిచేస్తాయి? మనం తాలన్యవిధానాన్ని అనలంబించి శాంతి కోసం చేస్తున్న కృషికూడా చైనాకు కడుపుమంటఅయింది. పరిస్థితి తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకొందామని మనం ఎంతో ప్రయత్నంచేశాం. కాని చైనా శాంతిని కాకుండా "మానవబలం చూడు; మా ఆయుధాలు చూడు" అంటూ విరుచుకుపడింది. అయితే మన సైనికులకూడ వారి నెదుర్కొనడంలో తీసిపోలేదు. వీరసాహసాలు వర్ణనాతీతం. 16 వేల అడుగులఎతు న ప్రాణాలొడ్డి పోరాడారు. అయితే అక్కడ మొదట మనకు కలిగినవి అపజయాలుగా తీసుకోరాదు. ఏమిటీ పశుబలంతో శత్రువు మనపై అకస్మాత్తుగా దాడిచేసినప్పుడు ఎవరయినా కొంత తగ్గవలసి వుంటుంది: దీనిని మనం పాఠంగా తీసికొని అప్రమత్తతలో వ్యవహరించాలి. ఈ సమయంలో దేశంలోని ప్రజలంతా ఏకత్రాటిపై ఐకమత్యంతో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి" అన్నారు.

శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ పెమ్మరాజు వెంకట్రావుకూడా మాట్లాడారు.

సభానంతరం శ్రీ కోరాడ రామకృష్ణ భరతనాట్యం, విందు జరిగాయి.

సభకు సుమారు 15 వేల మంది ప్రజలు వచ్చారు.

పాలకొల్లులో

పాలకొల్లు, ఏప్రిల్ 15: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు పాలకొల్లు పట్టణ కాంగ్రెసు సంఘంవారు ఘనస్వాగతమిచ్చి, 43 జతల ఎడ్లు బూన్చిన రథముపై ఆసీనులనుచేసి బ్రహ్మాండముగా ఊరేగింపు జరిపారు.

శ్రీ సంజీవయ్యయిక్కడకురాగానే వివిధవాయిద్యాలతో పట్టణ కాంగ్రెసువారు శ్రీయుతులు అద్దేపల్లి సత్యనారాయణ బాబ్జి, లచంట పెడగోపాలం, అడబాల వీరాస్వామిరాజు ప్రభృతులు స్వాగతమిచ్చారు. ఊరేగింపు అనంతరం, ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన సభావేదికపై కాంగ్రెసు అధ్యక్షులు ఆసీనులయ్యారు. ఛేర్మన్ శ్రీ సూర్యారావు సన్మానపత్రాన్ని కాంగ్రెసు అధ్యక్షులకు సమర్పించారు. శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, దేశరక్షణకు ప్రజలు సంపూర్ణ సహకారమివ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశరక్షణకు ప్రజలు సహకరించాలని శ్రీ అల్లూరి, శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, శ్రీ వి. బి. రాజగార్లు కోరారు. శ్రీ పరుచూరి శేషావతారం (ఎం. ఎల్. ఎ) అభినందనములతో సభ ముగిసింది. సభకు సుమారు 10 వేల మంది హాజరయ్యారు.

కాంగ్రెసు అధ్యక్షులవెంట శ్రీయుతులు మంతెన వెంకటరాజు, పెమ్మరాజు వెంకట్రావు అల్లూరి సత్యనారాయణరాజు, బి. వి. రాజు, కేంద్రమంత్రి కొత్త రఘురామయ్యగార్లు వున్నారు.

మరియు యిప్పుడు ప్రదర్శింపబడుచున్నవి

సోమరాజు	....	పిఠాపురము
సోమరాజు	....	నర్సిపట్నం
సీతాదేవి	....	నూజివీడు
నేషనల్	....	పాలకొండ
హనుమాన్	....	కొమారిపాలెం
శారద	....	నరసాపూర్
లక్ష్మి	....	వినుకొండ
అశోక్	....	రేపల్లె
గణేశ్	....	అత్తిలి
వీరభద్ర	....	నిడదవోలు
వెంకటేశ్వర	....	కావలి
వీరునాయుడు	....	యెల్లమంచిలి
శశి మహల్	....	రైచూరు
మొహిద్దీన్	....	గంగావతి
రామ	...	జడ్చెర్ల
భారత్	...	భోంగిర్
ఆజం	....	హోస్పేట
మహావీర్	....	తిరుపతి
వాహిని	....	తాడిపత్రి
సేగు	....	డోన్
రాధాకృష్ణ	....	మార్కాపూర్
ప్రకాష్	....	చాగలమర్రి

మిక్కిలి ప్రసిద్ధమైన శక్తిదాయకమగు మిఠాయి అండ్ టాఫీలు అత్యుత్తమ పదార్థములు: గ్లూకోస్, శుద్ధ చక్కెర, చిక్కని పాలనుండి తయారుచేయబడినవి మరియు వివిధ రకముల అసలైన పళ్ల రుచులు, సువాసనలలో లభించుచున్నవి.

పార్లే ప్రోడక్ట్స్ మేన్యుఫేక్చరింగ్ కం. ప్రైవేట్ లి., బొంబాయి-57

పళ్ల నొప్పి ఉన్నవారికి ఉపశమనం కలిగించు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో అత్యాశ్చర్యకరమైన ఫలితాలు

అయాచితమైన జాబులు* ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క దంత చికిత్సా విలువను ఋజువు పరచుచున్నవి

అనేక టూత్‌పేస్టులను వాడిచూచిన తరువాత, నా 50 వ. ఏట, ఫోర్‌హన్స్ అత్యుత్తమైనదిగా గ్రహించాను. గత 20 ఏళ్లనుంచీ దానిని వాడుచున్నాను. చాలామంది పరిచయులు లభించినవి. నా 72 వ. ఏట, పరిశుభ్రంగా వున్న, ఆరోగ్యవంతమైన నా పళ్ల పరిస్థితికి కారణం ఫోర్‌హన్స్ మహిమయే.

జి.ఎస్., మద్రాస్.

నేను మీ ఫోర్‌హన్స్‌ను 20 ఏళ్లకు మించి వాడుచున్నాను. దాని పరిశక్తిమేరకు, నేటికి నా వయస్సు 65 ఏళ్ల 5 మాసములు అయినా ఇప్పటికీ నా 32 పళ్లన్నీ ఆరోగ్యవంతంగా బాగున్నవి. ఈ రోజు వరకూ ఏ పళ్ల బాధయూ ఎరుగను.

డి.ఎన్.డి. అస్సాం.

నాకు ఫోర్‌హన్స్ కలిగించిన మహోపకారమును తామ స్వయంగా చూచినప్పటి నుంచీ మా కుటుంబంలో అందరూ ఇప్పుడు ఫోర్‌హన్స్ నే వాడుచున్నారు. అంతకు ముందు నేను పళ్ల నొప్పులు, పసు చిగుళ్ల బాధలు నర్తదా అనుభవించుచుండే వాడను. ఇప్పుడు నా పళ్లు గట్టిగాను తెల్లగాను వున్నవి. నా పసు చిగుళ్లు ఆరోగ్యవంతంగా వున్నవి. ఫోర్‌హన్స్‌కు ధన్యవాదాలు. కొన్ని ఏళ్ల నుంచీ పసు కుళుపులు లేవు. రమ్యరసు! నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలంచను.

జి.ఎస్. ఢిల్లీ

* ఈ యోగ్యతా పత్రములను తొలిపై మేనర్స్ అండ్ కం., లిమిటెడ్‌వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్‌పేస్టు

— సంపూర్ణ సమ్మేళనం కోసం.

ఫోర్‌హన్స్ ద్విగుణ చర్యగల టూత్ బ్రష్ వాడండి

మీ పసు చిగుళ్లను మెల్లగా తోమే టూత్ బ్రష్ ఇది ఒక్కటే

— మీ పళ్లను శుభ్రపరచును కూడా.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad 42703.